# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు



రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ నందికొండ నర్సింగరావు



16లో..

# అన్నదాతకు తప్పని..

# అవస్థలు



**లోవోల్టేజితో కాలిపోతున్న విద్యుత్ మోటార్లు**

**కెపాసిటర్లను ఏర్పాటు చేయాలంటున్న రైతులు**

**రైతన్నకు భారంగా పరిణమించిన వ్యవసాయం**

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త

అన్నం పెట్టే రైతన్నకు అవస్థలు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిబంధకంతో ఇబ్బందులు పడుతున్నారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు కురవడం, తెగుళ్ల సోకడం, పంట దిగుబడి తగ్గడం తదితర సమస్యలు రైతులను వెంటాడుతున్నాయి. సమస్యలను అధిగమించేందుకు రైతులు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పెట్టుబడి పెరిగి రైతులపై భారం పడుతుంది. ఆరుగాలం కష్టించినప్పటికీ ఆశించిన దిగుబడి రావడం లేదు. పెట్టిన పెట్టుబడి సైతం కూడా పూడడం లేదు. ఫలితంగా అప్పులపాలవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ యాసంగిలో వరి సాగు చేసిన రైతులు ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు.

2లో..



2వ పేజీలో...

## ఇసుక అక్రమ రవాణా అరికట్టాలి

- అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
- తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇసుక అక్రమ రవాణాలను అరికట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆమోదిత ఇసుక రీచ్‌లు ఉన్నాయి. ఇసుక వరకూ ఈ రీచ్‌లలో ఎంత క్వాలిటీ ఇసుక తీసారు. మిగితా బ్యాలెన్స్ ఎంత ఉంది అన్న దానిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త ఇసుక రీచ్‌స్ ఎన్ని ఎక్కడెక్కడ ఉన్నాయో క్షేత్రస్థాయిలో అధికారుల బృందం ఐడెంటిఫై చేసి నివేదిక సమర్పించాలన్నారు.



గిరిజన సంక్షేమానికి కృషి చేసినందుకు

## కేటీఆర్‌కి అభినందనలు

2లో...



2లో..

డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీకి

## సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నిర్మాణంలో ఉన్న డబుల్ బ్రెడ్ రూం ఇండ్ల కాలనిలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి పంపిణి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనూరాగ్ జయంతి మున్సిపల్,అర్‌అండ్‌బి అధికారులకు ఆదేశించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని శాంతినగర్, పెద్దూరు, రగుడు లో డబుల్ బ్రెడ్‌రూంలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# అన్నదాతకు తప్పని అవస్థలు

(మొదటి పేజీ తరువాయి..)

ఒకటి కాగానే మరొక సమస్య ఉత్పన్నమవడంతో పాలుపోవడం లేదు. ఈ యాసంగిలో పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు సోకడంతో వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి మందులను పిచికారీ చేసి అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ తరువాత త్రీ ఫేస్ కరెంట్ సరిగా ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనలు చేపట్టారు. విద్యుత్ సబ్‌స్టేషన్లను ముట్టడించారు. రహదారులపై రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. స్పందించిన ప్రభుత్వం సక్రమ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటి. రైతులు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమయంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడింది. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడంతో విద్యుత్ మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. 5 హెచ్‌పి విద్యుత్ మోటార్లను రూ. 35 వేల నుండి 40 వేలు చెల్లించి కొనుగోలు చేసుకున్నారు. లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతుండడంతో వేల రూపాయలు వెచ్చించి మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని తద్వారా తమపై ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ వస్తూ పోతూ ఉండడం, మోటార్లు కాలిపోవడానికి మరో కారణంగా చెప్పవచ్చు. విద్యుత్ సిబ్బంది ఫీడర్స్ వారీగా విద్యుత్‌ను ఆన్ చేయకుండా ఒకేసారి ఆన్ చేయడంతో సరఫరాలో అప్ అండ్ డౌన్ సమస్య ఏర్పడుతున్న ఫలితంగా మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ బావులు, బోర్ల కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా లో, హైవోల్టేజి కారణంగా కాలిపోతున్నాయి. రైతుల సహకారంతో విద్యుత్ సిబ్బంది కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరింగ్ సెంటర్స్‌కు తరలిస్తున్నారు. సహకరించకపోతే వరి పైర్లు ఎండిపోతాయని ఆందోళన చెందుతున్న రైతులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లకు, మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో విద్యుత్ సరఫరాలో అప్ అండ్ డౌన్ అయినప్పటికీ మోటార్లు కాలకుండా ఉపయోగపడేవి. ప్రస్తుతం కెపాసిటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని పలువురు రైతులు అంటున్నారు. ఫిబ్రవరి మాసంలోనే వ్యవసాయ రంగానికి ఇచ్చే విద్యుత్ సరఫరాలో సమస్యలు ఏర్పడితే మార్చి, ఏప్రిల్ మాసాలను తలుచుకుని రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్లు, బావుల కింద సాగు చేసిన వరి పైర్ల పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే వరి పైర్లు ఎండిపోక తప్పదంటున్నారు. రైతులు ఇటీవల కాలంలో శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్టర్లను ఏర్పాటు చేశారు. పొద్దస్తమానం పొలాల వద్ద కాపలా లేకుండా ఉండేందుకు శ్రమను తగ్గించుకునేందుకు గాను ఆటోమేటిక్ స్టార్లర్లను ఏర్పాటు చేయగా ట్రాన్స్‌కో అధికారులు తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నీరు వృధా కావడంతో పాటు తాగు, సాగు నీటి సమస్య ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగిస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టం వాటిల్లకుండా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు. లో, హైవోల్టేజి సమస్యను నివారించాలని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా కెపాసిటర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించవద్దని రైతులు కోరుతున్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీకి సిద్ధం చేయాలి





మొదటి పేజీ తరువాయి...

రగుడులో 72, శాంతినగర్ 204, పెద్దూరులో 516 డబుల్ బ్రెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టిన చోట బ్లాకుల వారీగా, నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన చోట విద్యుద్దీకరణ, సానిటరి, డ్రైన్స్ నిర్మాణం, విద్యుత్, సీవరేజ్, సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, అంతర్గత రోడ్లపై దృష్టి పెట్టాలని అన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. డబుల్ బ్రెడ్‌రూంలలో అరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడి కేంద్రంలకు అనువైన బిల్డింగ్‌లను గుర్తించాలని అన్నారు. కాలనీల అంతర్గాత రోడ్లలకు ఇరువైపుల మొక్కలు నాటాలన్నారు. మార్చి 15 వరకు పనులు పూర్తి చేసి అందజేసేల ప్రణాళిక సిద్ధాం చేయాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదనంలో గ్రౌండ్ అభివృద్ధి పనులను పరిశీలించారు. మార్చి నెలఖరులో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. అన్ని గేట్ల ప్రవేశ మార్గాలను అందంగా తీర్చిద్దిదాలన్నారు. క్రికేట్, కబడ్డి ,వాలీబాల్, కోర్టులను అభివృద్ధి చేయాలన్నారు. నాలుగు వైపుల హైమాస్ లైట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. వాకింగ్ ట్రాకింగ్‌లను కుడా ఏర్పాటు చేస్తు ఇరువైపుల అలంకరణ మొక్కలు నాటాలన్నారు. గ్రౌండ్‌లో మహిళలకు, పురుషులకు టాయిలెట్ బ్లాకులను నిర్మించాలని మున్సిపల్ అధికారులకు అదేశించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో విజయ్ కుమార్, అర్‌అండ్ ఈఈ శ్యామ్ సుందర్, ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ రాకతో గణపురం గులాబీమయం

### కేటిఆర్‌కు స్వాగతం పలికేందుకు తరలి వచ్చిన కార్యకర్తలు

### మండలంలో తహశీల్దార్, గురుకుల భవనం ప్రారంభం

### మండలంలో పోలీసుల భారీ భద్రత

గణపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, రాష్ట్ర బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాకతో గణపురం మండలం గులాబీమయంతో మారింది. ఉదయం నుండే బిఆర్‌ఎస్ కార్యకర్తలు ఉత్సాహంతో కేటిఆర్ రాకకు స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. శంషాబాదన ఎయిర్‌పోర్ట్ నుండి ఉదయం 10:45నిమిషాలకు హెలికాప్టర్‌లో గణపురం చేరుకున్న కేటిఆర్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్‌పి సురేందర్ రెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు కేటిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా, మండల నాయకులు కేటిఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మండలకేంద్రంలో కోటి 20లక్షలతో నూతనంగా నిర్మించినటువంటి తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి వెళ్గఆ తెలంగాణ సాంస్కృతి సాంప్రదయాలతో కోలాటాలు, బతుకమ్మ పాటల మధ్య కేటిఆర్‌కు స్వాగతం పలుకగా కార్యాలయాన్ని ప్రారంభించి తాసీల్దార్ సతీష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గాంధీనగర్‌లో నాలుగు కోట్ల రూపాయలతో బీసీ బాలికల గురుకుల భవనాన్ని కేటిఆర్ మంత్రులతో కలిసి ప్రారంభించారు. మంత్రి కేటిఆర్ రాకతో మండలం గులాబీ మయం కావడంతో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మండలంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్య, శాంతి భద్రతలకు ఆటంకం కల్గకుండా జిల్లా ఎస్‌పి సురేందర్ రెడ్డి, పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కేటిఆర్ పర్యటనను విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గండ్ర పద్మ, ఎంపిపి కావటి రజిత, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొలసాని లక్ష్మీనరసింహ రావు, పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోట్ల నగేష్, గణపురం, చెల్పూర్ సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, మోతే కరుణాకర్ రెడ్డి, ఐలోని రామచంద్ర రెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, బోయిన సాంభయ్య, బత్తిని శంకర్ గౌడ్, గాజర్ల రాజు, వీసం భరత్ రెడ్డి, ఎండి ఆసీఫ్, మార్క సాయి, మండల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



### గిరిజన సంక్షేమానికి కృషి చేసినందుకు

# కేటీఆర్‌కి అభినందనలు



మొదటి పేజీ తరువాయి...

**రామగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** సింగరేణిలోని జీఓ34 ప్రకారం 350 మంది గిరిజనులకి, అదే విధంగా నిర్వాసితుల రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం 665 మంది గిరిజనులకు శాశ్వత ప్రాతిపదికన సింగరేణిలో ఉద్యోగాలు కల్పించినందుకు మంత్రులు కేటీఆర్‌కి, సత్యవతిలు కృషి చేశారని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అభినందనలను తెలిపడం జరిగిందని పేర్కొన్నారు. వివరాల్లోకి వేళ్లితే గురువారం భూపాల్‌పల్లిలో సింగరేణి కార్మికుల కొరకు నిర్మించిన క్వార్టర్ల ప్రారంభంకు వచ్చిన మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, సత్యవతి రాథోడ్‌ను కలిసి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బానోతు కర్ణ నాయక్ ముందుగా గిరిజనుల సంక్షేమానికి చేసిన కృషిని గుర్తు చేసి అభినందనలు తెలపడం జరిగిందన్నారు. అదేవిధంగా సంఘం ఆధ్వర్యంలో అభినందనల ప్రతంను అందించామని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థలను పరిరక్షించకోవడంకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముందుటుందన్నారని, అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో గిరిజనులకు చట్టబద్ధంగా ఉద్యోగాల కల్పనేనని బానోతు కర్ణ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ విషయంను ప్రజలందరికీ తెలిసేలా గిరిజన ఉద్యోగులందరూ, సంఘం ఆధ్వర్యంలో కృషి చేసి సింగరేణిని పరిరక్షించుకోవడంలో ప్రాతులవ్వాలన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోళ్ళ రమేష్, సెంట్రల్ కమీటి నాయకులు అజ్మీర పెద్ద శంకర్ నాయక్, అజ్మీర చిన్న శంకర్ నాయక్, గుగులోతు సుందర్ నాయక్, తదితరులున్నారు.

## ఇసుక అక్రమ రవాణా

# అరికట్టాలి

మొదటి పేజీ తరువాయి...

అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశంలో ఇసుక టాక్స్ మీద ఓరియంటేషన్ ఇచ్చారు. ఇసుక టాక్స్‌ల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. ఈ నిధులతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఊతం అందించినట్లు అవుతుందన్నారు. జిల్లాకు సోర్స్ ఆఫ్ రెవెన్యూ జనరేట్ అవుతుందన్నారు. సమావేశంలో గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, వినోద్‌కుమార్, మాధురి, తాహశీల్దార్లు రీచ్‌లో ఉన్న సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి వికాస్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలి : పీఓ

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 23 , ప్రభాతవార్త:

గిరి వికాస్ దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడిఏ కార్యాలయంలో పీవో అంకిత్ గిరి వికాస్ పథకం అమలుపై పూర్వ వరంగల్ జిల్లా డీఆర్‌డిఏ అధనపు ప్రాజెక్టు డైరెక్టర్‌లు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు మరియు డివిజనల్ ఇంజనీర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఫెండింగ్‌లో ఉన్న అన్ని ధరఖాస్తులను వారం రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశిరారు. జిల్లాల వారిగా బడ్జెట్ కేటాయింపులు, భక్తుల వివరాలు, దరఖాస్తు దారుల సంఖ్య, భూగర్భజలశాఖ నుంచి జ్యూయాలజిస్టు నుంచి సర్వే వివరాలును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల అంచనాల వివరాలు మరియు మంజూరు చేయబడిన బోరు బావుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌పిడిసిఎల్ ద్వారా డిమాండ్ నోటీసుల వివరాలు, చెల్లింపులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటవీ సమస్యల కారణంగా దరఖాస్తులు ఏమైనా ఫెండింగ్‌లో ఉంటే తదుపరి చర్యలు తీసుకోవడానికి వివరాలతో కూడిన జాబితాను ఐటిడిఏకు పంపాలని అధికారులకు సూచించారు. గిరి వికాస్ పథకం అమలుకు వివిధ శాఖలైన భూగర్భ జలాలు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ, విద్యుత్‌శాఖ అధికారులంతా సమన్వయంగా పని చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీవో వసంతారావు, పిహెచ్‌ఓ భారతి, ఎన్‌పిడిసిఎల్ ఎస్‌ఇ సురేష్, ఏపిడి వెంకట నారాయణ, సాయి చరణ్, డిఇ జాటోత్ హార్జి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

### -- విషాదంలో కుటుంబ సభ్యులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో కౌలు రైతు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. గండ్రపల్లి గ్రామానికి చెందిన గొల్లెన శ్రీనివాస్ (32) అనే యువకుడు అదే గ్రామానికి చెందిన కచ్చు కొమురమ్మ అనే మహిళ వద్ద ఒక ఎకరం వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని పొలం వేసినట్లు గ్రామస్థులు ఎకరం వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని పొలం వేసినట్లు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. తనకున్న 20 గుంటల పొలంతో పాటు ఈ పొలాన్ని కూడా కౌలుకు తీసుకున్నట్లు ఆ పొలానికి నీళ్ళు పెట్టడానికి బుధవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో వెళ్ళిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు గంటలకు వెళ్ళిన శ్రీనివాస్ రాత్రి 11 గంటలైన ఇంటికి రాకపోయేసరికి కంగారు పడ్డ కుటుంబ సభ్యులు చుట్టపక్కల వెతకగా కరెంటు మోటర్ వద్ద మృతి చెంది ఉన్నట్లు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు.



మృతుడు శ్రీనివాస్ కు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఇద్దరు చిన్నపిల్లలే, భార్య ఆశా వర్కర్ గా పనిచేస్తుందని, ఇద్దరు చిన్న పిల్లలు కావడం కుటుంబ పెద్దను కొల్పోయి ఆమె ఏడుస్తున్న తీరుతో అక్కడికి వచ్చిన వారందరూ కన్నీళ్ళ పర్యంతమయ్యారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ హస్పటల్‌కు తరలించి పోస్టుమార్టం నిర్వ హించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గండ్రపల్లి సర్పంచ్ ఎంపిటిసి కోరారు.

## అవినీతికి పాల్పడుతున్న టిబిజికెఎస్

### - హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అభియోగం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థలో గుర్తింపు యూనియన్‌గా ఉన్న టిబిజికెఎస్ అవినీతి, అక్రమాలకు పాల్ప డుతుందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అవినీతి, అక్రమాలపై సింగరేణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. సింగరేణిలో విజిలెన్స్ విభాగం ఉన్నప్పటికీ అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతుందని ఆరోపించారు. వీరితోపాటు ఇంకో కార్మిక సంఘం కూడా అవినీతికి పాల్పడుతుందని అన్నారు. అవినీతి నిరోధించేందుకు సింగరేణి చైర్మన్ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు బిఎస్ రెడ్డి, కుమార్, ప్రసాద్, శ్రీకాంత్, రాంమోహన్, రవి శంకర్, రాంశంకర్ తదితరులున్నారు.

## ఆర్థిక పునరావాస పథకాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంగి, ప్రభాతవార్త :

దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక పునరావాస పథకాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఈ పథకం ద్వారా 1150000 రూపాయల విలువ గల 18 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. 21 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి, 40 శాతం సదరమ్ సర్టిఫికెట్ ఉన్నవారు, గ్రామీణ ప్రాంతవాసులకు 150000లోపు, పట్టణవాసులకు 200000లోపు వార్షికాదాయం ఉండాలని, అలాగే ఈ వార్షిక సంవత్సరానికి ఐదు సంవత్సరాల పూరనం వయోవృద్ధుల సంక్షేమశాఖ నుండి ఎలాంటి సబ్సిడీ లోన్ పొంది ఉండకూడదన్నారు. ఆర్థిక పునరావాస పథకం కింద సబ్సిడీ లోన్ పొందితే ఐదు సంవత్సరాలు ఈ పథకం లబ్ధి పొందలేరన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి పోస్టల్ భీమా ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన చిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి గ్రామీణ తపాలా ఇన్సూరెన్స్ లో చేరి, మూడు నెలలకి రూ. 3144 ప్రీమియం చెల్లించాడు. కాగా శ్రీకాంత్ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 3 లక్షలు చెక్కును గురువారం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ చాంద్ పాలసీదారుడు నామిని ఆయన చిలువేరు మాధవికి అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చాంద్ మాట్లాడుతూ..... పోస్టల్ ద్వారా అందిస్తున్న ఇన్సూరెన్స్ స్కీమ్‌లో ప్రతి ఒక్కరు చేరాలని సూచించారు.

## వివాహ వేడుకల్లో డిసిసి అధ్యక్షులు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మాజీ ఎంపీపీ నక్క జ్యోతి-రాములు కూతురు వివాహ వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ కూతురు, మూడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏసుదాసు కుమారుల వివాహం చందుర్తి మండల కేంద్రంలో పెరుక కళ్యాణ మంటపంలో గురువారం జరుగగా నూతన వధూవరులను ఆది శ్రీనివాస్ ఆశీర్వదించారు. అలాగే జడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి వేల్పుల వనజ దేవస్వామి, మేకల గణేష్, నాయకులు చెలుకల తిరుపతి, మనోహర్, ఏనుగుల కనకయ్య, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, కనకరాజు, రాము, ప్రసాద్, రవి శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి, చిలుక అంజిబాబు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## శృంగేరీ మహా కుంభాభిషేకంలో పాల్గొన్న ఆలయ అర్చకులు

వేములవాడ, ప్రభాతవార్త :

తుంగానది తీరంలోని పవిత్ర క్షేత్రమైన శృంగేరీలో శ్రీ భవానీ-మలహానికరేశ్వరస్వామివారి మహా కుంభాభిషేకంలో వేములవాడ రాజన్న ఆలయ అర్చకులు అప్పాల రాజచంద్రశర్మ, గోపన్నగారి గణేశ్, కేశన్నగారి కృపాల్‌లు పాల్గొన్నారు. జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ భారతి తీర్థ మహాస్వాముల వారి ఆజ్ఞానుసారం ఈ నెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు శృంగేరీ క్షేత్రంలో లక్షమోదక గణపతి హోమం, చతుర్వేద పారాయణములు, అష్టాదశ పురాణ పారాయణములు, అతిరుద్ర మహా యాగము నిర్వహించారు. కాగా వేములవాడ రాజన్న ఆలయ అర్చకులు ఇట్టి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు శృంగేరీ శారదపీఠం వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలో గల వినాయక గార్డెన్‌లో గురువారం జరిగిన వివాహ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దిడ్డి రాము, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, మొలుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి 25వేల విరాళం అందించిన బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి దేవాలయ కమిటీ అధ్యక్షుడు పిట్టల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం ఉదయం హోమయజ్ఞం, కుంకుమపూజ అంగరంగ వైభవంగా కులస్తుల ఆధ్వర్యంలో చేయగా మహిళలు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జూలపల్లి జడ్పీటీసీ కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా స్పందించిన బొద్దుల లక్ష్మణ్ వారి కోరిక మేరకు వెంటనే 25వేల 116రూపాయల విరాళాన్ని దేవాలయ నిర్మాణానికి హామీ ఇవ్వగా గురువారం కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు దండే వెంకన్నపటేల్, చాతల కాంతయ్య ఆధ్వర్యంలో తొగర్రాయిలోని దేవాలయం వద్దకు వెళ్లి విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో అనేకమందికి ఆర్థిక సహాయాలు, విరాళాలు అందిస్తూ తన ఉదార హృదయాన్ని చాటుకుంటున్నాడు. ఈసందర్భంగా పెద్దమ్మతల్లి దేవాలయ పాలకమండలి సభ్యులు లక్ష్మణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పెద్దమ్మతల్లి పాలకవర్గ సభ్యులు పోచమల్లు, అనిల్, రమేష్, శ్రీనివాస్, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

### వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్

పెగడపల్లి - ప్రభాతవార్త :



మూఢనమ్మకాలు నమ్మి జీవితాలు నాశనం చేసుకోవద్దని వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ అన్నారు. మండంలోని నందగిరి గ్రామంలో అంతర్జాతీయ మ్యాజిక్ దినోత్సవంను పురస్కరించుకొని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ విద్యార్థులకు మూఢనమ్మకాలపై ఆవగహన, ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాలలో చేతబడి, మంత్రాలు పేరుతో అనేక మందిపై దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. వీటిపై ప్రభుత్వాలు బాధ్యత వహించి మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకరావాలని డిమాండు చేశారు. మూఢ నమ్మకాలపై పోరాటం చేస్తు ఇంద్రజాల ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్న నరేష్‌ను వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, నాయకులు మాల రవి, చారి, లచ్చయ్య, శంకర్, మైపాల్, వీరమల్లు తదితరులు ఉన్నారు.

## మూడు గ్రామాల్లో వైద్య శిబిరాలు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మూడపల్లి, అనంతపల్లి, కొత్తపేట గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా 2085 గొర్రెలు, 590 మేకలకు మొత్తం 2675 జీవాలకు నట్టల మందులు ఇవ్వడం జరిగిందని మండల పశువైద్యాధికారి నితిన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గొర్రెల కాపరులు, పశువైద్య సిబ్బంది బాలకృష్ణ, అజయ్ పాల్గొన్నారు.




## కల్లెడలో గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల మందు పంపిణీ

*జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :*



పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో 22 నుండి 28 వరకు నడుస్తున్నటువంటి ఉచిత గొర్రెల,మేకల నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలంలోని కల్లెడ గ్రామంలో గురువారం 1155 గొర్రెలకు,160 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి ఉచిత నట్టల మందును ప్రతి గొల్ల కురుమ యాదవ రైతులు సద్వినియోగం చేసుకొని గొర్రెల అభివృద్ధి కొరకు పాటుపడాలని వాటి సంరక్షణ కొరకు నట్టల మందును విధిగా వాడాలని పశు వైద్య శాఖ తరపున సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జె.మహేశ్వరరావు,ఎంపిటిసి పరుశురాం గౌడ్,ప్రాథమిక సహకార సంఘం సింగిల్ విండో చైర్మన్ సందీప్‌రావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ హిమజ, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్, రాజేష్, దైవవీణ ఆఫీస్ సబార్డినేట్స్ రాజు,అనిత,వెంకటమ్మ,సహాయకులు సంజయ్,గొల్ల కురుమ యాదవ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపూర్ కాంగ్రెస్ ప్లీనరీకి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి రాయపూర్‌కు బయలు దేరారు. ఈనెల 25,26 తేదీలలో రెండు రోజుల పాటు చత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో జరుగనున్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశానికి హాజరు కావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి పిలుపు రావడంతో జీవన్‌రెడ్డి తరలివెళ్లారు.భారీ ఎత్తున జరిగే ఈ ప్లీనరీకి దేశం నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు డెలికేట్లు హాజరుకానున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ 12 వార్డులో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ నక్క గోపాల్ సతీమణి లక్ష్మి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. వారి వెంట నాయకులు అల్లాల రమేష్‌రావు, గాజుల రాజేంధర్, స్థానిక కౌన్సిలర్ నక్క జీవన్‌కుమార్, బొల్లి శేఖర్,నక్క గంగా రాం, విజయ్, లక్ష్మణ్, గంగాధర్, యూత్ సభ్యులు రాందాస్, అనిల్, కుల పెద్దలు తదితరులు ఉన్నారు.

# మార్చి 1న రామకృష్ణ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



మార్చి ఒకటో తేదినా రామకృష్ణ,ఎన్ఎస్‌వి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను పురస్కరించుకొని విద్యాసంస్థల అధినేత యాద రామకృష్ణ మెగా జాబ్ మేళా 2023 పోస్టర్ ఆవిష్కరిరణ చేశారు.ఇట్టి జాబ్ మేళాలో 35కుపైగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత కలిగిన కంపెనీలను ఒకే వేదికగా చేసి రామకృష్ణ డిజి స్కూల్ వాణినగర్‌లో మార్చి 1వ తేదినా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఇట్టి జాబ్ మేళాలో విప్రో,జెన్ ప్యాక్, హెచ్‌సి ఎల్, ఓజాస, టాటా, జస్ట్ డయల్,టాలీ అకాడమీ, అరబిందో ఫార్మా,అపోలో ఫార్మ,జివికె కష్ట్రక్షన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఎస్బీఐ కార్డ్స్ లాంటి మరెన్నో ప్రఖ్యాత కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని సాఫ్టువేర్ డెవలపర్,హెచ్ ఎగ్జిగ్యూటివ్స్ అండ్ యుఎస్ ఐటి రిక్రూటర్,గూగుల్స్ మ్యాపింగ్ నాన్ వాయిస్,ఫార్మసిస్ట్,అసిస్టెంట్ ఫార్మసిస్ట్,బిజినెస్ డెవలప్ మెంట్ అసోసియేట్, మార్కెంటింగ్, మేనేజర్లు, జనరల్ మేనేజర్, అసిస్ట్,మేనేజర్ రిలేషన్షిప్, మేనేజర్ లాంటి కార్పోరేట్ స్థాయి ఉద్యోగాలు అందించా లని లక్ష్యంతో మొట్టమొదటి సారిగా ఎక్కువ కంపెనీలతో ఈ ఉద్యోగ మేళను ఇక్కడికి తీసుకు రావడం జరుగుతుంది.కాబట్టి ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్,బిటెక్ చదువు తున్న లేదా డిగ్రీ, బిటెక్, ఎంబిఏ, ఎంసిఏ,పిజి పూర్తి చేసిన విద్యార్థులు ఇట్టి ఉద్యోగ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఇట్టి ఉద్యోగ మేళాలో పాల్గొనే విద్యార్థులు నేరుగా కళాశాలలో గాని లేదా ఆన్‌లైన్‌లో గాని మీయొక్క పేరును ముందుగా నమోదు చేసుకొని ఉద్యోగ మేళాలో పాల్గొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకో వాలని కోరారు. కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల కరస్పా ండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సి పల్ కొక్కుల రాజేంధర్,వెంకట రమేష్, చిటికెల శ్రీనివాసరెడ్డి, మునీంధర్‌రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ మల్లేశం,పాల్గొన్నారు.

## శ్రీ పోలేశ్వర స్వామివ దేవాలయం హుండీ లెక్కింపు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



శ్రీ ఫొలస్తేశ్వర స్వామి దేవాలయం పొలాస మహా శివరాత్రి జాతర యొక్క హుండీల ఆదాయం గురువారం రవి కిషన్ ఇన్స్పెక్టర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ వారి పర్యవేక్షణలో ఆలయ ఈవో పి.వేణు గోపాల్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఆలయ ఈవో మాట్లాడుతూ ఉండి ద్వారా రూ.2 లక్షల 11 వేల 489 రూపాయలు సమకూరినట్లు మహా శివరాత్రి రోజు టికెట్ల ద్వారా రూ.83,441/- మొత్తం రూ.2,94,930/- సమకూరినట్లు తెలిపారు.గత సంవత్సరం కంటే రూ.40 వేలు ఆదాయం ఎక్కువ వచ్చినట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా....!!

### -- ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి

*మల్యాల, ప్రభాత వార్త:*



జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల కొండగట్టులోని ప్రసిద్ధి గాంచిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 100 కోట్ల నిధులు మంజూరు చేసి, ఆలయ అభివృద్ధికి స్వయానా కొండగట్టు ఆలయంకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి మార్గదర్శకాలు చేసిన మహానీయుడు రాష్ట్ర సిఎం కేసీఆర్ కు ముత్యంపేట గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తెలిపారు. సుమారు 600 ఏళ్ళ చరిత్ర కలిగిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉండడం గర్వకారణమని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి నోచుకోకుండా అంజన్న ఆలయం కు వచ్చే యాత్రికులు ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొట్టమొదటిసారిగా సిఎం కేసీఆర్ కొండగట్టు ఆలయ అభివృద్ధికి కంకణం కట్టుకుని స్వయానా కొండగట్టు ఆలయానికి వచ్చి 100 కోట్లతో పాటు మరో 500 కోట్లు కూడా మంజూరు చేస్తానని ప్రకటించడం ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని సర్పంచ్ తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. సిఎం కేసీఆర్ పట్టుదల, కార్యదీక్షకు నిదర్శమని హామీ ఇచ్చినట్టుగానే కొండగట్టుకు వచ్చే నిధుల వరాలు కురిపించడం తమ గ్రామం తరపున గ్రామస్థులంతా కలిసి కొండగట్టుకు పాదయాత్ర నిర్వహించి కేసీఆర్ ప్రత్యేక ధన్యవాదలతో పాటు అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగినట్లు కూడా ఆయన తెలిపారు. సిఎం ప్రత్యేక దృష్టి సారించడం వల్లనే రానున్న రోజుల్లో కొండగట్టు మరో యాదాద్రిగా అవతరించబోతుందని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పిఎఫ్‌యంఇ స్కీ ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా మహిళ సంఘాల సభ్యులకు పియంఎఫ్‌యంఇ ద్వారా ఫుడ్ ప్రాసెస్ యూనిట్లకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని,దీని ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకునే అవకాశం ఉంటుందని జిల్లా సెర్ప్ ఫామ్ అధికారి సూదం వెంకటేష్ అన్నారు.గురువారం జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ సిబ్బంది,స్త్రీనిధి సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహిళల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సబ్సిడీ యూనిట్స్ అందివ్వడం జరుగుతుందని,ఇట్టి రుణాలకు 35 శాతం సబ్సిడీ లభిస్తుందని,అందుకోసం సిబ్బంది గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించి యూనిట్లు అందించేలా చూడాలని అన్నారు.స్త్రీనిధి రీజినల్ మేనేజర్ ఆనందరావు మాట్లాడుతూ స్త్రీనిధి రికవరీ వంద శాతం ఎలాంటి పెండింగ్ లేకుండా చేయించాలని,అలాగే టార్గెట్ ప్రకారం పూర్తి చేయాలని అన్నారు.ఎపియం వి.గంగాధర్,సిసిలు పి.గంగారాం,పి. విద్యాసాగర్, బి.రవీంధర్, సిహెచ్ సంతోష్,స్త్రీనిధి మేనేజర్లు మారుతి,రాణి,ఇంకా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో షీటీమ్స్‌పై అవగాహన సదస్సు

*కొడిమ్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల విద్యార్థులకు జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీటీమ్స్ బృందం వారు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా విద్యార్థినులు,యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తించవద్దని,వెలికి చేష్టలు,కామెంట్స్ చేయరాదని అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు.మనుషుల అక్రమ రవాణా ఎలా జరుగుతుందో దానిని నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.లావణ్య,ఎస్ఎంసి చైర్మన్ ఈ.శ్రీనివాస్‌చారి,ఎస్సై వెంకట్‌రావు,జిల్లా పోలీస్ శాఖ నుండి ఎఎస్ఐ వలి,కానిస్టేబుల్ సౌజన్య,సంతోష్‌లు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# శ్రీ చైతన్యలో రహదారి, మహిళల భద్రతపై అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రత, మహిళల భద్రత అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారి బి. శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరు విధిగా రహదారి నియమాలు పాటించాలని సూచించారు. లేని పక్షంలో ప్రమాదాలు తప్పవని పేర్కొన్నారు. మహిళల భద్రతపై మహిళలకు ఎలాంటి ప్రాణభయం గానీ, ఈవ్‌టీజింగ్ వలన ఏమైనా భయం ఉంటే షీ టీమ్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ యువత విధిగా రహదారి భద్రతపై, మహిళలు వారి భద్రతపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు



ఎవరైనా చెడు వ్యసనాలు, డ్రగ్స్ బానిస అయినవటువంటి సంఘటనలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రహదారి నియామాలు పాటించాలని అన్నారు. రహదారిపై వాహనాలను బాధ్యతగా నడిపినప్పుడే ప్రమాదాలు నివారించ వచ్చని అన్నారు. రహదారి ప్రమాదాలను నిర్వహించేందుకు కళాశాల ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని అన్నారు. తర్వాత షీ టీమ్ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిన మహిళల భద్రత ఇంచార్జీలు మహిళల భద్రత గురించి వారు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు గురించి వివరించారు. తర్వాత మెకానికల్ విద్యార్థిని, విద్యార్థులు రహదారి భద్రత, మహిళల భద్రత పైన ప్రజలకు అవగాహన కలిగించు టకు బైక్ ర్యాలీని చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో 100 మంది విద్యార్థులు భద్రతపైన నినాదాలు చేస్తూ ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ కళాశాల ప్రాంగణం నుంచి గీతా భవన్ వరకు వెళ్ళి తిరిగి కళాశాల ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలనాధికారి పారుమెల్ల రామారావు, మీడియా ఇంచార్జీ గొంటి రమేష్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ బి. రవీందర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి 15వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**- ఆలయకమిటీ సభ్యులు**

మంథని - ప్రభాతవార్త




మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నుండి నాలుగు రోజులపాటు నిర్వహించే మహాకుంభాభిషేక మహోత్సవాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేరళ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించే 15 వ వార్షికోత్సవంలో భాగంగా ఈనెల 24,25,26,27 తేదీల్లో శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ శివ, శ్రీ విష్ణు, శ్రీ జ్ఞానసరస్వతి, శ్రీ ప్రసన్నాంజ నేయ, నవగ్రహ విగ్రహాలకు, ధ్వజస్థంబానికి మహాకుంభాభిషేకాన్ని నిర్వహిస్తారని వారు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేక పూజలు అర్చనలు, హోమాలను నిర్వహిస్తారన్నారు. ఈనెల 27 సోమవారం ఉదయం 9.11గంటలకు శ్రీ అయ్యప్పస్వామికి 1008 కలశపూజ, సహస్ర కలశాభిషేకం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. వీటిలో పాల్గొనే జంటలు ఈనెల 26వ తేదీ వరకు రూ.1000చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాకుంభాభిషేకాన్ని విజయంతం చేయాలని వారు కోరారు. 27వ తేదీ సాయంత్రం 5గంటల నుండి నిర్వహించే స్వామివారి శోభయాత్రలో కేరళ వాయిద్యాలతో పాటు మహిళల కోలాటాలు ఉంటాయని పట్టణంలోని భక్తులు పాల్గొనాలని దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి విజయకుమార్, ఉపాధ్యక్షులు మల్క రామారావు, ఎరుకల పోచం, కార్యదర్శి సింగారపు కిష్టయ్య, కోశాధికారి కొంతం రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదదర్శి జక్కుల చంద్రశేఖర్, గుండా రాజు, భద్రి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి సీనియర్ జర్నలిస్ట్ మృతి

**-అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల**

**-సంతాపం వ్యక్తం చేసిన పలువురు ప్రజాప్రతినిధులు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వరదరాజన్(60) హైదారాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో హార్ట్ ఆటాక్‌తో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. కాగా గురువారం వరదరాజన్ నివాసంలో అంతిమ యాత్రలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వరదరాజన్ కుటుంబ సభ్యులను ఓదార్చాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద రాజన్ ఆకాల మృతికి చింతిస్తు న్నానని ఆయన మృతి తీరని లోటని పేర్కొ న్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగ కుండా నిర్భయంగా నిజాలను వెల్లడించిన వ్యక్తి అని సమాజానికి ఆయన చేసిన సేవలను ఈ సందర భంగా గుర్తుకు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. కాగా అంతిమ యాత్రలో జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



**వరద రాజు మృతి పత్రికా రంగాని తీరని లోటు : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి**

సీనియర్ జర్నలిస్టు వరదరాజన్ గుండె పోటుతో మృతి చెందడం పత్రికా రంగానికి తీరని లోటని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వరదరాజన్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

**సామాజిక, నైతిక విలువలు కలిగ వ్యక్తి వరదరాజన్ : కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

సీనియర్ జర్నలిస్టు వరదరాజన్ గుండె పోటుతో మృతి చెందడం బాధాకరమని సామాజిక, నైతిక విలువలు కల్గిన వ్యక్తి వరదరాజన్ అని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం గురువారంతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా తన రాజకీయ ఎదుగదలకు కారణమైన వారిలో ముఖ్యు లో వరదరాజన్ ఒకరని తెలిపారు. కాగా వరదరాజన్ కుటుంబానికి తన సంతాపాన్ని తెలియజేశారు.

**వరదరాజన్ మృతి చాలా బాధాకరం : మహ్మద్ ఖుతుబోద్దీన్**

పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వరదరాజన్ మృతి చెందడం చాలా భాదాకరమని కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు, మార్కాజి ఇంతె జామి కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఖుతుబోద్దీన్ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెల్లడించిన వరదరాజన్ ఆకాల మరణం తనను వ్యక్తిగతంగా మనోవేదనకు గురి చేసిందన్నారు. రాజన్‌తో ఉన్న అనుబంధాన్ని జర్నలిస్టులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరదరాజన్ కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియపరిచారు.

# వంజరి కులాస్థులు రిజర్వేషన్ల పునరుద్ధరణకు తహసీల్దార్‌కు ఫిర్యాదు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



వంజరి కులాస్థులు రిజర్వేషన్ల పునరుద్ధరణ గురించి జిల్లా వంజరి సంఘం ఆధ్వర్యంలో మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ వంజరి కులం ప్రస్తుతం బిసి-డిలో ఉందని వంజరి కులం అంటే సంచార జాతి (వనములలో సంచరించే వారని) తెలిపారు. ప్రత్యేక కుల వృతి అంటూ లేని జాతి వంజరి జాతి అని సంస్కృతి నాగరికతను, జీవన విధానాన్ని బట్టి సంచార తెగగా గుర్తించి రిజర్వేషన్ కల్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 30న 1977లో జీవో నెం.245ద్వారా ఎస్టి జాబితాలో చేర్చిందన్నారు. తిరిగి 1979లో అనగా ఫిబ్రవరి 23, 1979లో జీఒ నెం.44ద్వారా ఎస్టి జాబితా నుంచి తొలగించి బిసి-డిలోకి మార్చిందన్నారు.దీంతో వంజరి జాతికి అన్ని రకాలుగా అన్యాయం జరిగిందని అభివృద్ధి చెందే అవకాశం లేకుండా పోయిందన్నారు. కావున తొలగించిన ఎస్టి రిజర్వేషన్ ప్రభుత్వం తిరిగి పునరుద్దరించాల్సిందిగా తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంజరి కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'కుమారుడి' మృతితో మానసిక వేదనకు గురై 'తల్లి' ఆత్మహత్య

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఒక్కగానొక్క కుమారుడు మృతితో మానసిక వేదనకు గురై తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం...ఆత్మకూర్ గ్రామానికి చెందిన నేరేళ్ళ రాజగంగు (53)కు ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు నేరేళ్ళ శివకుమార్, భర్త లక్ష్మినర్సయ్య బతుకుదెరువు నిమిత్తం గల్ఫ్ వెళ్ళాడు. గత మూడు నెలల క్రితం రాజగంగు కుమారుడు శివకుమార్ ఆత్మహత్య చేసుకోగా...అప్పటి నుంచి ఎదిగిన కుమారుడు మృతి జీర్ణించుకోలే కపోయింది. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురై బుధవారం అర్ధరాత్రి ఇంట్లో నుంచి వెళ్ళి ఇంటికి కొంత దూరంలోనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. భార్య మృతి సమాచారం తెలుసుకున్న భర్త లక్ష్మినర్సయ్య స్వగ్రామానికి పయణమయ్యాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంమెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా..మృతురాలి పెద్ద కూతురు స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

# కొమొరెడ్డి మల్లిఖార్జున్‌రెడ్డికి ఘన నివాళులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని ఎర్రపూర్ తండాలో స్వర్గీయ కొమొరెడ్డి మల్లిఖార్జున్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను గ్రామ సర్పంచ్ నునావత్ శాంత జవహర్‌లాల్, గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నునావత్ శాంత, మాజీ సర్పంచ్, హైకోర్టు న్యాయవాది, టిపిసిసి రాష్ట్ర నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి స్రవంతిలు మల్లి ఖార్జున్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు మలావత్ భూమనాయక్, కార్బన్ భూమనాయక్, మాజీ సర్పంచ్ మలవాత్ రాములు నాయక్, మలావత్ గంగారాం నాయక్, లావుడియా కిషన్ నాయక్, తండా సభ్యులు, పుప్పాల శంకర్, గుండెల రాజన్న, గంగోని బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర జాప్యమే బదిలీలు పదోన్నతుల ప్రక్రియకు అవరోధం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**




ఉపాధ్యా యిల బదిలీలు,పదోన్నతుల విషయంలో బేక్ రావడం చాలా శోచనీయమని ప్రభుత్వమే బాధ్యత తీసుకొని షెడ్యూల్‌ని పూర్తి చేయాలని టిపిటిఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేందర్ అన్నారు.గురువారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేం దర్ మాట్లాడుతూ జివో 317 విషయంలో ప్రభుత్వం చూపిన శ్రద్ధ,ప్రస్తుత బదిలీలు, పదోన్న తులలో విషయంలో చూపడం లేదన్నారు. ఉపాధ్యా యిలలో ఎంతో వ్యతిరేఖ వచ్చిన ప్పటికి బలవంతముగా షెడ్యూల్‌ని పూర్తి చేశారని గుర్తు చేశారు.అన్‌లైన్ పద్ధతిలో బదిలీలు, పదోన్నతులు జరిపితే షెడ్యుల్ త్వరగా పూర్తి చేయవచ్చు అని చెప్తూనే మరో వైపు షెడ్యూల్ తీవ్ర జాప్యం చేసిందని అన్నారు. న్యాయపరమైన చిక్కులు తలెత్తె అవకాశం సృష్టించబడిందని అభిప్రాయపడ్డారు.సమస్యలని పరిష్కరించి షెడ్యూల్ పూర్తి చేయాల్సి బాధ్యత ప్రభుత్వం మీద ఉందని, సత్వరమే పనిని పూర్తి చేసి ఉపాధ్యా యిల విశ్వాసం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమానాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ పూరెల్లి రవీందర్, జిల్లా ఉపాధ్యాక్షుడు మల్లారపు పురుషోత్తం, రవీందర్, భాస్కర్ పాల్గొన్నారు.




## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన పంచాయతీరాజ్ డిప్యూటి కమీషనర్

**మల్యాల, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పంచాయతీరాజ్ రూరల్ ఎంప్లాయిమెంట్ డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్ లు పరిశీలించారు. గురువారం ఆయన మల్యాల మేజర్ పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న కార్యక్రమాలపై తనిఖీలు నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలకు తోడుగా గ్రామ అభివృద్ధికి చేపట్టాల్సి న పలు అంశాలపై ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, డివిజనల్ పంచాయతీ అధికారి కనకదుర్గ, ఎంపిడివో వాసవి, కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

## నేడు మంథని మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

**- పాల్గొననున్న రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్**

**మంథని - ప్రభాతవార్త**



మంథని మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నేడు శుక్రవారం ప్రమాణస్వీకారం చేయనున న్నదని ఈ కార్యక్రమానికి రా ష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్యఅథితిగా పాల్గొంటారని దీనిని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విజవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మంథని ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని మారె ్కట్ కమిటీ నూతన పాలకవర్గం ఎంపికకు పూర్తిస్థాయిలో సహాకరించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజకు అదేవిధంగా మంత్రులు కొప్పుల ఈశ్వర్, కెటిఆర్, నిరంజన్‌రెడ్డి, హరీష్‌రావులకు నూతన చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి కృతజ ్ఞతలు తెలిపారు. మద్యాహ్నం 3గంటలకు స్తానిక మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించే ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంథని డివిజన్‌లోని బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతి నిదులు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలరు ్లు, మహిళా నాయకు రాలు అందరు పాల్గొని విజయంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరక్టర్లు వేల్పుల గట్టయ్య, జంజర్ల గట్టయ్య, రైతు బందు అధ్యక్షుడు ఆకుల కిరణ్, మండలపార్టీ అద్యక్షుడు ఏగోలం శంకర్‌గౌడ్ పాల్గోన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ హాత్ సే హాత్ జోడో కార్యక్రమ ఇంచార్జికి ఘన సన్మానం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



తెలంగాణ కా ంగ్రెస్ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోరుట్ల నియోజకవర్గ హాత్ సే హాత్ జోడో కార్యక్రమ ఇంచార్జి గడుగు గంగాధర్ ఒక శుభకార్యక్రమ నిమిత్తం మెట్‌పల్లికి గురువారం విచ్చేయగా ఆయనను పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శేకర్‌గౌడ్, టిపిసిసి నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎండి ఆవేజ్, నాయకులు గంగోని బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెంచికల్‌పేటలో బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా బొడ్రాయిని ప్రతిష్టించారు. డప్పుచప్పుళ్ళ, శివసత్తుల పూనకాలు, గ్రామ మహిళలు మంగలహారతులతో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని ఈ ఉత్స వాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టించి గ్రామంలోని నలు మూలల ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ వెంకటేష్, ఉప సర్పంచ్ లింగాల కుమార్‌లతోపాటు కమిటీ సభ్యులున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జగ్గాసాగర్ విద్యార్థి

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా అథ్లెటిక్ ఆసోసియేషన్ మెట్‌పల్లిలో నిర్వహించిన యు-18 లాంగ్‌జంప్ విభాగంలో మండలంలోని జగ్గాసాగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థి మాదం నవదీప్ మొదటి స్థానంలో నిలిచి హన్మకొండ జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రాధిక గురువారం తెలిపారు. కాగా రా ష్ట్ర స్థాయి పోటీలకు జగ్గాసాగర్ విద్యార్థి నవదీప్ ఎంపిక కావడం పట్ల గ్రామ సర్పంచ్ బద్దం సుగుణ రాజేష్, ఎంపిటిసి బోగ వందన-గంగాధర్, ఉపాధ్యాయ బృందం, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



గ్రామాల్లో కంటి వ్యాధులతో బాధ పడుతున్న వారికోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్ రావు అన్నారు. గురువారం సుల్తాన్‌పూర్ గ్రామంలో సర్పంచ్ ఆర్షణ పెల్లి వెంకటేశ్వ రరావుతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కంటి వ్యాధులతో బాధప డుతున్న వారు కంటి వెలుగు శిబిరాల్లో కంటి పరీక్షలు చేసుకోని ఉచితంగా ఇస్తున్న కంటి అద్దాలను తీసుకోవాలన్నారు. 135 మందికి కంటి పరీక్షలు చేసి 35 మందికి రీడింగ్ అద్దాలను అందజేసినట్లు వైద్యాధికారి నిస్సాక్రిష్టినా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీఒ అనిల్‌రెడ్డి,ఉపసర్పంచ్ హరీష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ ఏర్పాటుకు భూమి పూజ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మండలంలోని జూలపల్లిలో మల్లికార్జున స్వామి, బీరన్న ఆలయాల ప్రాంగణంలో సింగరేణి నిధుల ద్వారా బోర్‌వెల్ ఏర్పాటు కోసం గురువారం సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు ఎస్ఈ సివిల్ పద్మరాజు, డివైజిఎం షఫీ, సివిల్ సూపర్ వైజర్ సమ్మయ్య, మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ ఎలబోయిన కుమార్, కుర్మ సంఘం అధ్యక్షులు కొమ్ము వెంకన్న, బీరన్న ఆలయ చైర్మన్ కొమ్ము గోపాల్, నాయకులు, గ్రామస్తులున్నారు.

## విజేతలకు బహుమతుల ప్రదానం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మండలంలోని పెంచికల్‌పేటలో గురువారం లైట్ టెన్నిస్ నైట్ సర్కిల్



క్రికెట్ టోర్ని విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. గ్రామంలో బొడ్రాయి వేడుకల సందర్భంగా నైట్ క్లబ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, 15 టీములు పాల్గొన్నాయి. అనవేన సదానందం టీం ప్రథమ, పిడుగు విష్ణు వర్ధన్ టీం రన్నర్‌గా నిలిచింది. కాగా పిడుగు రాజు, పెగడపల్లి రాకేష్, ఇరుగురాల్ల శ్రీధర్‌లు ఈ పోటీలకు ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పెంచికల్‌పేట గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మార్చి 4,5 తేదిల్లో సిరిసిల్ల, వేములవాడలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర

**- నియోజకవర్గంలోని ఎమ్మెల్యేల అవినీతిపై చార్జిషీట్**

**- అదానీ వ్యవహారంపై మోడి సమాదానం చెప్పడం లేదు**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**



**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మార్చి మొదటి వారంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పాదయాత్ర ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఆది శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాథ్ సే హాథ్ జోడో పాదయాత్రలో బాగంగా మార్చి మొదటి వారంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి పర్యటిస్తారని తెలిపారు. అందులో సిరిసిల్ల, వేములవాడలో మార్చి 4,5 తేదిల్లో పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్రలో నియోజకవర్గాల్లోని అధికార పార్టీ ఎమ్మెల్యేల అవినీతిపై చార్జిషీట్‌లు వెల్లడిస్తామని పెర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైపల్యాలను ఎండగడుతామని ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదానీ వ్యవహారంపై హిడెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై ప్రధాని నరేంద్ర మోడి ఎందుకు సమాదానం చెప్పడం లేదని ప్రశ్నించారు. పెరుగుతున్న దరలు, అత్యదిక నిరుద్యోగం, పరిపాలన వైపల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చుడానికి ప్రభుత్వం చేస్తున్న ఏజెండాకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. అదానీ వ్యవహారంపై పార్లమెంట్ ఉభయ సభల్లో పూర్తి మెజారిటీ ఉన్న మోడి ప్రభుత్వం ఈ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని ఆది డిమాండ్ చేశారు. ప్రధాని మోడి నల్ల దనాన్ని బారత్‌కు రప్పిస్తానని ప్రతి పౌరుని ఖాతాలో 20 లక్షలు జమ చేస్తామని చెప్పిన వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. మోడి ప్రత్యర్థులను భయపెట్టడానికి తన ఆర్థిక ప్రయోజనాలకు అనుకూలంగా లేని వ్యాపార సంస్థలను శిక్షించడానికి ఈడి, సిబిఐలను ఉసిగొల్పి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. విమానాశ్రయాల నిర్మాణంలో ఎలాంటి అనుభవం లేకున్నా అదానీ గ్రూప్‌కు మోడి ప్రభుత్వం కట్టబెట్టిందని ఆరోపించారు. గత తొమ్మిదేళ్లుగా మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మార్చి మొదటి వారంలో నిర్వహించనున్న రేవంత్ రెడ్డి పాదయాత్రను సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ అద్యక్షులు ఆకునూరి బాల్‌రాజు, పట్టణ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సూర దేవరాజ్, నాయకులు చొప్పదండి ప్రకాష్, ప్రశాంత్ గౌడ్, వంగ మల్లేశం, చింతపాటి రామస్వామి, నక్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓసిపి 5తో గోదావరిఖనిని నాశనం చేస్తున్న సింగరేణి

**- సిపిఐ నేత మద్దెల దినేష్ - అడిషనల్ కలెక్టర్‌కు వినతి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఓసిపి 5తో సింగరేణి యాజమాన్యం గోదావరిఖనిని నాశనం చేస్తుందని సిపిఐ నేత మద్దెల దినేష్ మండిపడ్డారు. ఓసిపి 5 భారీ నుంచి గోదావరిఖనిని కాపాడాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణకు గురువారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఓసిపి 5తో గోదావరిఖనిని నాశనం చేస్తూ, బ్లాస్టింగ్‌లతో శ్మశానంగా మారుస్తున్నారని ఆర్జీ 1 అధికార యంత్రాంగంపై ఆయన విరుచుకుపడ్డారు. ఓ సంఘానికి పెద్ద ఎత్తున దావత్ ఇస్తూ శవాల మీద పేలాలు ఏరుకున్న ముఖ్య అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు ఈ ప్రాంతానికి శనిలా పట్టారని అన్నారు. ముఖ్య ప్రజాప్రతినిధి, అధికారి, ఒకరిద్దరు కాంట్రాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా వారి ధనదాహం తీర్చుకునేందుకు గోదావరిఖనిని ఓసిపి 5తో నాశనం చేస్తున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కమీషన్‌లకు కక్కుర్తి పడే అధికారులు, అధికారుల వంత పడుతున్న ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు సిగ్గుండాలని అసహనం వ్యక్తం చేశారు. హైకోర్టులో రిట్ ఫిటిషన్ వేస్తే తప్ప సింగరేణి అధికారుల మదం తగ్గిందని, త్వరలో ఓసిపి 5 పేలుళ్ల గురించి వివిధ విచారణల కమిటీ వస్తున్న నేపథ్యంలో వారికి అనుకూలంగా ఉండే ఓ సంఘానికి అధికారులు, ఓ ఇద్దరు కాంట్రాక్టర్లు దావత్‌లు ఇవ్వడం సిగ్గు చేటని, ఓసిపి 5, పిసి పటేల్ కుంభ కోణం త్వరలో బయట పడుతుందని, ఎవరెవరికి ఎంత వాటాలు పోతున్నాయని అన్ని బయటకు తెస్తామని అధికారులను హెచ్చరించారు. మన ఊరును మనమే కాపాడుకుందామని, ఏ ఒక్క స్వార్థ, అవినీతి అధికార ప్రజాప్రతినిధులు , అధికారులు కాపాడలేరని, మనమే తిరగబడి పోరాడి మన ప్రాంతాన్ని మనమే కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఆయన వెంట ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు రేణికుంట్ల నరేంద్ర, గడప శ్రీ కాంత్, అనిల్ తదితరులున్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**- రామగుండం నగర కమీషనర్ బి.సుమన్ రావు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని రామగుండం కార్పోరేషన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ బి.సుమన్ రావు సూచించారు. 15వ డివిజన్ సిఇఆర్ క్లబ్‌లో కంటి వెలుగు శిబిరంను గురువారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధ పడుతున్న వారు ఈ శిబిరం ద్వారా కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమున్న వారికి ప్రభుత్వం కళ్ల అద్దాలను కూడా అందించడం జరుగుతుందని, అంతేగాకుండా ఆపరేషన్లకు కూడా రిఫర్ చేస్తుందని చెప్పారు. 15వ డివిజన్ కార్పోరేటర్ బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ నీలిమా, సూపర్ వైజర్ సీతా రామయ్య, సుజాత, సువర్ణ, హరిహర నాయక్, పాశం శ్రీనివాస్ యాదవ్, గుడిసెల రవి తదితరులున్నారు.



# గుండె పోటు లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ ఆదేశాల మేరకు ఏరియా వైద్య, ఆరోగ్య విభాగం డిప్యూటీ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో జిడికె 1, 3వ ఇంక్లయిన్‌లో గుండె పోటు లక్షణాలు, నివారణ చర్యలపై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ ఉద్యోగస్తులకు గుండె పోటు లక్షణాలపై, గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. జాగ్రత్తలు పాటిస్తే గుండె జబ్బులు దరి చేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్‌బాబు, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు, గని ఫిట్ సెక్రటరీ సుంకరి నారాయణ, ఫిట్ ఇంజనీర్ ఎ.శివకుమార్, సర్వేయర్ ఐ.శ్రీనివాస్, సంక్షేమ అధికారి జి.హనుమంత రావు, ఇతర అధికారులు, ఉద్యోగులున్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో ట్యూబర్స్ పోస్ట్‌లకు

# దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్య కళాశాల జగిత్యాలలో ట్యూబర్ పోస్ట్‌లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాంట్రాక్ట్ పద్దతిలో ఎంపిక చేయుటకు అర్హత కలిగిన వారు తేది 03.03.2023 ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాల,జగిత్యాలలో జరుగనున్నదని వైద్య కళాశాల ప్రిన్సిపల్,జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపినారు.మొత్తం పోస్టులు 14 ఉండగా అందులో అనాటమీ 4,ఫిసిఓలవజి 3,ఫార్మకాలజీ 2,ఫోరెన్ సీక్ మెడిసిన్ 2,బయో కెమిస్ట్రీ 3 ఉన్నాయి.ట్యూబర్లు (వైద్యేతర పోస్ట్ గ్రాడ్యూయేట్లు) ఎమ్‌ఎస్‌సి (మెడికల్) సంబంధిత డిగ్రీ నందు ఉన్న నాన్ మెడికల్ పోస్ట్ గ్రాడ్యూయేటును ట్యూబర్స్ ఈ పోస్ట్‌కి అర్హులు.ప్రాథమిక నియామకం సమయంలో అభ్యర్థి తప్పనిసరిగా 45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలి.నెలకు వేతను రూ.57,700/-,సంబంధిత మెడికల్ సబ్జెక్టులలో పిహెచ్‌డి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ట్యూబర్స్ పోస్టులు పోస్ట్ కాల వ్యవధి 3 సంవత్సరాలుగా ప్రకటనలో తెలిపారు.వాకిన్ ఇంటర్వ్యూ వచ్చేటప్పుడు ఎస్ఎస్‌సి నుంచి ఎమ్ఎస్‌సి వరకు గల అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకురావాలి.ఇతర వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌లో చూడగలరు.

# నేడు కమాన్‌పూర్‌కు మంత్రి కొప్పుల

**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గుండారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం రానున్నారు. మంత్రి వెంట వెంట పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పి చైర్మన్ జక్కు శ్రీవర్షినిలు కూడా పాల్గొననున్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనికి ఘన స్వాగతం పలికిన సిపిఐ నాయకులు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం తర్వాత మొదటిసారి కరీంనగర్ కు వస్తున్న సందర్భంగా మండలంలోని నుస్తులాపూర్ లో సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని తిరుపతి మాట్లాడుతూ..... సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు రాష్ట్ర కార్యదర్శిగా నియామకం తర్వాత మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ స్టేజీ వద్ద తిమ్మాపూర్ మండల సమితి పక్షాన కూనంనేని మహిళలు హారతుల తోటి నాయకులు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అల్గునూర్ నుండి ర్యాలీగా కరీంనగర్‌లో జరుగు సిపిఐ కరీంనగర్ ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశానికి కలెక్టరేట్ ఎదురుగా ఉన్నటువంటి రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించు సమావేశానికి హాజరైన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల సహాయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, నాయకులు సాయిల తిరుపతి, మర్రి కొమురయ్య, ఎల్లస్వామి, గంగిపల్లి శంకర్, వంగల భాస్కర్ రెడ్డి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుండి మహాకుంభాభిషేక మహోత్సవం

- 15 వసంతాల సందర్భంగా సహస్ర కళశాభిషేకం
- వేడుకలకు ముస్తాబైన దేవాలయం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 24నుండి 27వ తేదీ వరకు మహాకుంభాభిషేక మహోత్సవంతో పాటు 15 సంవత్సరాలను పూర్తిచేసుకున్న సందర్భంగా సహస్ర కళశాభిషేకం నిర్వాహణతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించటానికి దేవాలయం కమిటీ ఏర్పాట్లను పూర్తిచేసింది. 15సంవత్సరాల క్రితం దాతల సహకారంలో విశాలమైన స్థలంతో పాటు అందమైన దేవాలయంతో ఇదే ప్రాంగణంలో గణపతి, సుబ్రమణ్యస్వామి, శివ, విష్ణు,జ్ఞాన సరస్వతి, ప్రసన్నాంజనేయ స్వామి, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించారు. ఇక్కడ నిత్యపూజలను నిర్వహిస్తారు. అదేవిధంగా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో భక్తులతో దేవాలయం కిటకిట లాడుతుంది ఇక్కడ నిత్య భజనలు, అన్న దానంతో విరాజిల్లుతుంది. ఈనెల 24నుండి ప్రారంభ మైయ్యే మహా కుంభాభిషేక మహోత్సవానికి కేరళ గురుస్వామి నంబూద్రి ఆధ్వర్యంలోఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీనిలోభాగంగా ఈనెల 24 శుక్రవారం సాయంత్రం 5.30గంటల నుండి 7.30గంటల వరకుఆచార్య వర్ణము స్వామివారి అనుజ్ఞాపూజ, గురు, గణపతి, వదు,శుద్ధి హోమగుండంలో



అగ్ని ప్రజ్వలనం, యజ్ఞపురుష ఆవాహనం, హోమం అష్టదిగ్బంధనం, ప్రసాదశుద్ధి, మూల పూజ, రాత్రి నైవేద్యపూజ, హరతి, హరివ రాసనం, తీర్థ ప్రసాదం ఉంటుంది. 25వ తేది శనివారం ఉదయం 5గంటలకు శంకువాద్యంతో స్వామివారి మేలుకొలుపు, 5నుండి 6.30గంటల వరకు నిత్యఅభిషేకం, ఉసాపూజ, ఉదనై వేద్యపూజ, హరతి ఉంటుంది. అదేవిదంగా ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు మూల పూజ, అష్టద్రవ్య గణపతి హోమం, సుకృత హోమం, గాయత్రి హోమం, బాగ్య సూక్త, సంవాదసూక్త, హోమం, మృత్యుంజయ హోమం, వాహన విగ్రహ,పరిగ్రహము, విగ్రహ శుద్ధి, జలద్రోని పూజ, తీర్థ అవా హనం, జలాధివాసం, పంచగవ్య, నవకళ శపూజ, పంచగవ్య అభిషేకం, నవకళా భిషేకం, మధ్యాహపూజ, హారతి తీర్థప్ర సాద వినియోగం ఉంటుంది. సాయంత్రం 5గంటల నుండి 7.30గంటల వరకు ప్రాయ శ్చిత్త హోమం, మహాసుదర్శన హోమం, రాత్రి నైవేద్యపూజ హారతి తీర్థప్రసాద వినియో గంతో పాటు హరివారసం ఉంటుంది. 26వ తేది ఆదివారం ఉదయం 5గంటలకు పాంచజన్య వాయిద్యంతో స్వామివారి మేలుకొలుపు, 5నుండి 6.30గంటల వరకు నిత్య అభిషేకం, ఉషాపూజ, ఉదయ నైవేద్యపూజ, మూల పూజ, అష్టద్రవ్య గణపతి హోమం, మూల మంత్ర హవనం, నవగ్రహ పూజ, నవగ్రహ హోమం, త్రిస్టుపవ్యు హోమం, ప్రాయశ్చిత్త హోమం, పంచగవ్య హోమం, పంచగవ్య నవక కళశపూజ, అభిషేకం, మధ్యాహ్న పూజ, హారతి తీర్థప్రసాదవితరన ఉంటుంది. సాయంత్రం 5గంటల నుండి 7గంటల వరకు మూల పూజ, మహాసుదర్శన హమం, అకోర హోమం, భగవత సేవ, దోవ ఆవహనం, జలాదివాసం నుండి భింబుదారణ, విగ్రహాన్యాసన, వయ్యపూజ, శయ్యాదివాసం,, ఆదివాస కళశపూజ,అదివాస హోమ ం, శయ్యదగ్గర హారతి హరివారాసనం ఉంటుంది. **అయ్యప్పస్వామి మహోత్సవాన్ని విజయవంత చేయండి**

**- దేవాలయం కమిటీ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**

మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం ఏర్పాటు చేసకుని 15సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈనెల 2,25,26,27వ తేదీల్లో నిర్వహించే మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలను మంథని పట్టణంనుండే కాకుండా చుట్టుపక్క గ్రామాలకు చెందిన అయ్యప్పస్వామి భక్తులు పాల్గొని విజయవంతం చేయయాలని చివరిరోజున నిర్వహించే శోభాయాత్రలో ప్రతి ఒక్క భక్తుడు పాల్గొనాలని దేవాలయం కమిటీ అద్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ కోరారు.

## గుండె జబ్బులపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 కృషి భవన్‌లో మొదటి బదిలీ ఉద్యోగులకు ఆరోగ్య అధికారిని పద్మ ఆరోగ్యం, అలవాట్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచి ఆహారపు అలవాట్ల వల్ల మాత్రమే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, ఆరోగ్య సమస్యలున్న మధుమేహం, బిపి ఉన్న వారు టైం ప్రకారం భోజనం చేస్తూ, టైం ప్రకారం నిద్రపోవాలని, ప్రతీ రోజూ టైం ప్రకారం మందులు వాడుతూ వ్యాయామం, యోగా చేయాలని అన్నారు. ఇక మద్యం, పొగాకు వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విధిగా మెడికల్ చెకప్ చేయిస్తూ, ఏదైనా ఛాతిలో నొప్పి అనిపిస్తే వెంటనే సమపంలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, రక్షణాధికారి భారత్ కుమార్, సంక్షేమాధికారి సురేందర్, ఫిట్ సెక్రటరీ రవీందర్, ఉద్యోగులు, తదితరులున్నారు.

## మచ్చుపేట కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.

ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల



మేరకు ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా తాళ్లపల్లి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎండి.రజాక్, మర్ల దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా అలిశెట్టి సురేష్, కోశాధికారిగా నగునూరి మల్లికార్జున్, ప్రచార కార్యదర్శిగా పులిపాక రమేష్, సహాయ కార్యదర్శిగా కండె మోహన్‌లను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్ ఆధ్వర్యంలో యువజన శాఖ గ్రామ అధ్యక్షునిగా కలవేన దేవరాజ్, ఉపాధ్యక్షునిగా అలిశెట్టి మహేష్, బిసి సెల్ అధ్యక్షునిగా గొర్ల స్వామి, ఉపాధ్యక్షులుగా తిరుమల రాజు, అదేవిధంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షునిగా ఇరికిల్ల రాజేశం, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా గొర్ల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందుల పద్మా ఆనంద్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదం శ్రీనివాస్, వార్డు సభ్యులు దొంతుల రాకేష్, మద్దె రాజు, జెట్టవేన రాకేష్, సీనియర్ నాయకులు నగునూరి మల్లయ్య, అలిశెట్టి రామస్వామి, దుండె రాజేందర్, దుండె రాజేశం, చంచు లింగయ్య, మద్దె రవి, మొండి, యూత్ సభ్యులు దొమ్మటి శేఖర్, రమేష్, బూడిద రమేష్, సతీష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితున్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయ కుడు లింగం చిన్న మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డాడు. కరీంనగర్ పట్టణం లోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా, గురు వారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పరామర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు, వార్డు సభ్యుడు మామిడి సంపత్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ దంపతులు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని పట్టణంలోని శివకిరణ్ గార్డెన్‌లో గురువారం స్నేహ-రాహుల్ వివాహ వేడుకలు జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఆయన సతీమణి మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ముత్తారం మండలం పోతారం గ్రామంలో వేముల భూమక్క చంద్రయ్యల కుమారుడు సతీష్ మనుశ్రీల వివాహ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సనల్ పుట్ట శైలజ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేర్వేరుగా జరిగిన ఈ వివాహ వేడుకల్లో కౌన్సిలర్ వికె రవి, బిఆర్ఎస్ నాయకుడు సముద్రాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మి కుంట మండలం లోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన అంబాల లలిత - సమ్మయ్య కుమా రుడు యుగేందర్ - అపర్ణ రిసెప్షన్ వేడుకలలో రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజీగిరి షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి సదయ్య, సలీం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందులను గురువారం మండల పశువైద్యాధికారి విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ సమ్మయ్య యాదవ్ హాజరై నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి విజయ్‌కుమార్ మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు వచ్చే వాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, గొర్రెల కాపరులు వారి గొర్రెలకు తప్పకుండా నట్టల నివారణ మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీకాంత్, యాదవ కులస్తులు సల్లాల రాజు, తిరుపతి, గట్టయ్య, రవి, మల్లేష్, కులస్తుల, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొలిపాక సదయ్య కుమార్తె అఖిల వివాహం గురువారం జరుగుగా ఆహ్వానం మేరకు సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్ హాజరై పెండ్లి కానుక కింద 3వేల ఆర్థిక సహాయం అందించారు.

# కాంగ్రెస్ పార్టీకి అపూర్వ ఆదరణ, తట్టుకోలేక పోతున్న బిఆర్ఎస్ నేతలు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీకి రామగుండం నియోజక వర్గంలో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ వస్తుందని, దీన్ని తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డులు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలు గడిచిన 16 రోజులుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ తిరుగుతూ ప్రజలను సమీకరిస్తుందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే గురించి ఆరా తీస్తే అంతా శూన్యమేనని ఆయన తెలిపారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు నూటికి నూరు



శాతం మద్దతు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. గురువారం నాడు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మున్సిపల్ ఏరియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం పొందిందని వారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి చేపట్టక పోవడంతో ప్రజలు చీదరించు కుంటున్నారని వారు తెలిపారు. ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహి స్తున్న రామగుండం నియోజక వర్గంలోని 37వ డివి జన్‌లో నిన్న కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రజలను కలిస్తే ఆ ప్రాంతంలో ఒక్క రోడ్డు కూడా లేదని వారు ఆరోపించారు. ఎమ్మెల్యే నివాసముంటున్న 37వ డివిజన్‌లో రోడ్లు ఏ ప్రాంతానికి కూడా సరిగ్గా లేవని, బహిరంగంగా కూడా వారు నిరూపించేందుకు తాము సిద్ధమని మహాంకాళి స్వామి అన్నారు. దేశ సంపదను దోచి పెడుతున్నాడని ఆయన ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల రమేష్, యుగేంధర్, ఆసిఫ్, ధనుంజయ్, దశరథం, దూళికట్ట సతీష్, గౌతమ్, సతీష్, నజీమోద్దిన్, సిరిపురం మహేష్, కీర్తి నాగరాజు, జక్కుల రాజేందర్, హరిప్రసాద్, తిరుపతి రెడ్డి తదితరులున్నారు.




## మార్చి 4న హుండీ లెక్కింపు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీలను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో మార్చి 4న ఉదయం 9 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. హుండీ లెక్కింపు నందు ఆసక్తి గల భక్తులు ఆరోజు ఉదయం 9 గంటల లోపు డ్రెస్ కోడ్(లుంగీ, బనియన్)తో హాజరు కాగలరని కోరుతున్నారు.

## గాయత్రిలో ఘనంగా రైమ్స్ ఫెస్ట్

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*




పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో గురువారం రైమ్స్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు రంగు రంగుల వస్త్రధారణలో వచ్చి పాఠశాలలో సందడి చేశారు. వివిధ రైమ్స్‌కు తగ్గట్లు విద్యార్థినీ, విద్యార్థులు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం పిల్లందరూ స్వపరిచయం చేసుకొని, తమకు ఇష్టమైన విషయాల గురించి వెల్లడించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరం అంతా నేర్చుకున్న రైమ్స్ అన్నింటిని ప్రదర్శించడం వల్ల పిల్లల్లో మానసిక ఆనందం కలిగించాలనే ఒక మంచి ఆలోచనతో ఈ రైమ్స్ ఫెస్ట్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం, పోషకులు పాల్గొన్నారు.

## జనరల్ మజ్దూర్‌లపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ జనరల్ మజ్దూర్‌లపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న యూనియన్ నాయకులను తరిమికొడుతామని ఆర్జీ 2 జనరల్ మజ్దూర్ కార్మికులు హెచ్చరించారు. గురువారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్‌భవన్‌లో జనరల్ మజ్దూర్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఉన్న నిబంధనలకు అనుగుణంగా అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్‌లను ఆర్జీ 2 ఏరియాలో సర్ఫేస్‌కు కన్వర్షన్ చేశారని, దానిలో భాగంగా 100 మంది కార్మికులను మొదటి విడతగా ఓసిపి 3లో సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌లుగా పోస్టింగ్ ఇచ్చారని, అలాగే డిప్యూటేషన్‌లో వికెపి, 7ఎల్ఇపిలో పని చేస్తున్న జనరల్ మజ్దూర్‌లను అర్హత పొందని దృష్ట్యా గని అవసరాల దృష్ట్యా మదర్ మైన్‌కి పోస్టింగ్ ఇచ్చారని, దానిని ఆసరాగా చేసుకొని కొంత మంది స్వార్థ యూనియన్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, దీనిని మానుకోకపోతే తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బి.వెంకటేష్, పి.శ్రీకాంత్, జి.శ్రావణ్, తాలా వెంకటేష్, వి.శ్రీకాంత్, నాగరాజు, కె.రమేష్, ఎన్.సతీష్, బి.కనకయ్య, ఎల్.కుమార్, అఖిల్ తదితరులున్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న బిసి సంఘం జాతీయ నేత

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



విజయవాడ కనకదుర్గమ్మ వారిని బిసి సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ గురువారం దర్శించుకున్నారు. ఇటీవల నూతనంగా నియమితులైన శ్రీ దుర్గా మల్లేశ్వరీ స్వామి వార్ల దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబును ఆయన మర్యాదపూర్వకంగా ముందుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమ్మవారిని దర్శించు కొని మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను ఆయనకు ఎపి బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తోట చంద్రశేఖర్ అందజేశారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి నియోజక వర్గంలోని తుర్కల మద్దికుంట గ్రామంలో గురువారం గ్రామ ప్రజల సహకారంతో నిర్మించ తలపెట్టిన పోచమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, వైస్ ఎంపిపి రాజయ్య, సర్పంచ్ జయప్రద-సంజీవ రెడ్డి, గ్రామ అధ్యక్షులు చాంద్, ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఈదునూరి మల్లేష్, ముత్యాల సురేష్, నర్సింగ్, కిష్టయ్య, సల్లు, సత్యనారాయణ, రామచంద్రా రెడ్డి, మధూకర్ రెడ్డి, చంద్రయ్య, లక్ష్మయ్య, ముత్యాల రాము, ఈదునూరి వెంకట్, సంపత్ రెడ్డి, తాళ్లస్వామి, శ్రీనివాస్, రాజేశం, స్వామి, తిరుపతి, లక్ష్మి, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోండి


*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. పెద్దపల్లి మండలంలోని అప్పన్న పేట గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీకటి స్వరూప పోశాలు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు విజయ రావు, యూత్ అధ్యక్షులు లక్ష్మణ్, గ్రామ పాలక వర్గం, వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రజలను చల్లగా చూడాలని పూజలు చేసిన పుట్టమధు

*రామగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త*



మండలంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ప్రత్యేకాపూజలను చేశారు. వివరా ల్లోకి వేళ్ళితే గురు వారం మండలంలోని పన్నూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామా దేవతలను దర్శించుకున్న ఆయన ప్రత్యేకాపూజలను చేశారు. ఈసందర్భంగా మండలంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. అనంతరం వివిధ వివాహా వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వేంట ఏఎంసీ మాజీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ అల్లం పద్మ. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, తదితర నాయకులున్నారు.

## విజయమ్మ ఫౌండేషన్ ద్వారా పుస్తె, మట్టెల అందజేత

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ మేర కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం రామిళ్ల అరుణ సదానందం దంపతుల కూతురు సౌమ్య వివాహం నేడు జరుగనుంది. ఈ మేరకు వారి పేదరికాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పుస్తె మట్టెలను ఆ యువతికి అందించారు. ఈ మేరకు గురువారం 3వ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి



శ్రీనివాస్ సౌమ్యకు పుస్తె, మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎడెల్లి శ్యాం, సిద్ధు తదితరులున్నారు.

# త్వరలోనే బాసర ఆలయ పునర్నిర్మాణం

- శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శనం
- శృంగేరి వెళ్లివచ్చిన ఆలయ బృంధంతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆలయాల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఆలయాలకు పునర్వైభవనాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా యాదాద్రి తరహాలోనే దక్షిణభారతదేశంలో ప్రసిద్ధి చెందిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శనం, ఆగమ నిర్దేశం మేరకు బాసర ప్రధాన ఆలయ పునర్నిర్మాణ ప్రక్రియ జరపాలని కేసీఆర్ దిశానిర్దేశం మేరకు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాలనుసారం బాసర ఆలయ బృంధం శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి స్వామి వద్దకు వెళ్లారు. ప్రధాన ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్లాన్‌తో పాటు ఆగమ , ఆలయ సంబందమైన ప్రతిపాదనలను స్వామి ముందుంచారు. గర్భాలయాన్ని కృష్ణ శిలలతో అత్యద్భుతంగా నిర్మించడం, సరస్వతి అమ్మవారి దర్శనం అనంతరం పక్కనే ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ప్రతిమ కనిపించేలా ప్రత్యేక నిర్మాణం, మహాంకాళి అమ్మవారి ప్రతిమ వెనుక ప్రాకారం మండపం, ప్రాకారం లోపల శివాలయ పున: ప్రతిష్ట, దత్తాత్రేయ స్వామివారి స్థలంమార్పిడి, నలుదిక్కులా రాజగోపురాల నిర్మాణం, అనివేటి మండప విస్తరణ, ధ్వజ స్థంబం ఏర్పాటు ఆలయ ప్రాంగణంలో యాగశాల ఏర్పాటు తదితర వాటిపై శృంగేరి పీఠాధిపతి పలు మార్పులు, సూచనలు చేశారు. శృంగేరి పీఠం నుంచి తిరిగి వచ్చిన ఆలయ బృంధంతో గురువారం శాస్త్రినగర్‌లో దేవాయదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శృంగేరి పీఠాధిపతి చేసిన మార్పులు, సూచనలు మంత్రికి వివరించారు. పీఠాధిపతి సూచించిన విధంగా ఆలయ పునర్నిర్మాణం ప్లాన్‌ను సిద్దం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. క్యాకాంప్లెక్స్, కార్యనిర్వహణ అధికారి కార్యాలయం, 100 గదుల చౌల్ట్రీ, దాతల సహాయతో నిర్మించే 50 వసతి గదులు, ఇతర నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఈ ప్లాన్‌ను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత ఆయన ఆదేశాల మేరకు పనులు చేపడుతామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన వారిలో ఈవో విజయ రామారావు, స్థపతి వల్లి నాయగం, ఎస్ఈ మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ శరత్‌పాఠక్, స్థానాచార్యులు, పూజారులు తదితరులు ఉన్నారు.

# గోపాల్‌పేట్ తండాలో ఈగల బెడదపై స్పందించిన బీజేపీ నాయకులు

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని గోపాల్‌పేట్ తండాలో ఈగల బెడద అనే వార్త పేపర్‌లో వచ్చిన కథనంకు స్పందించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు గోపాల్‌పేట్ తండా, సోనాపూర్ తండా, రాజేశ్వర్ తండాలను వారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు నాయకులతో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడికి వెళ్లిన ఈగల గుంపుతో ఇబ్బందులు పడుతున్నామని, తండావాసులు అనారోగ్యం పాలువుతున్నారని వారికి తెలియజేశారకు. తండా పైభాగంలో పౌల్ట్రీఫామం నుంచి దుర్వాసన వచ్చి ఈగలు విపరీతంగా పెరిగిపోయి తండాలోకి చొచ్చుకుని వచ్చాయని తెలిపారు. ఈ వాసనను తట్టుకోలేక ఊరి బటయకు వచ్చాయనితండా వాసులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చుట్టు పక్కల గ్రామాలకు కూడా ఈ దుర్వాస వస్తుందని, ఈగల బెడద సమస్యను పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు కరిపె విలాస్, స్టడీ సర్కిల్ స్టేట్ కన్వీనర్ వెంకటేష్, మండల ప్రధాన



కార్యదర్శి చాణక్య, ఐటీ సెల్ కన్వీనర్ తిరుమల చారి, గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి ధన్‌రాజ్, సీనియర్ నాయకులు అల్లాడి నర్సయ్య, చందు, జీవన్, అంబాజి, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేఖానాయక్‌ను సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు

పెంబి, ప్రభాతవార్త :



ప్రపంచ మేధావి భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి 2 ఎకరాల భూమిని ఖానాపూర్ లో కేటాయించడం హర్ష నీయం, ఆదర్శ ప్రాయమని పెంబి మండల అంబే ద్కర్ సంఘం నాయకులు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రాసి దేశానికి దశ దిశ చూపి, సమ సమాజ స్థాపనకు కృషిచేసిన అంబేద్కర్‌కు ఇచ్చే గౌరవమని అన్నారు. ఈ సందర్భంగా పెంబి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్‌ను శాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబే ద్కర్ సంఘం మండల అధ్యక్షులు గోదూరి బద్దయ్య, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సోన్న రాజేందర్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, బోరె శేఖర్ పాల్గొన్నారు.

## శెనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సిఎం కేసీఆర్ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం బాసర మండల కేంద్రంలో మండల నాయకులతో కలిసి శెనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారకు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, కిర్గుల్



సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ దరఖాస్తు గడుపు పెంపు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 6 నుండి 10వ తరగతిలో ప్రవేశం కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయుటకు తుది గడువు మార్చి 1వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న గడువు ముగి యడంతో మరో వారం రోజులు పెంచినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు దర ఖాస్తు చేసుకోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేయుటకు సమీప మీసేవా కేంద్రాల్లో లేదా అంర్జాల కేంద్రాల్లో సంప్రదించి సంబంధిత వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నిర్మల్ వార్త

## కంటి వెలుగు శిభిరాన్ని పరిశీలించిన అధికారులు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిభిరాన్ని గురువారం తహసిల్దార్ శ్యామ్ సుందర్, ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. కంటి వెలుగు శిభిరాన్ని గురువారం పరిశీలించి సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ముందుకు వచ్చి కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఆకాష్ గడ్వాలే, ఆప్థాలమిక్ అసిస్టెంట్ చెరుకు రాజ్యం, హెల్త్ సూపర్‌వైజర్లు తద్దురాం, రోజా ఆర్ఐ అభిమన్యు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి

పెంబి, ప్రభాతవార్త :



ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి. నారాయణ అన్నారు. ఖానాపూర్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన గురువారం పెంబి మండ లానికి వచ్చారు. ఈసందర్భంగా ప్రజలతో పరిచయం ఏర్పర్చుకుని పోలీసులు ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. పోలీసులతో ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మండల నాయకులు సిఐ నారాయణను శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకాల ఫౌండేషన్ చైర్మెన్ రాంచందర్, పెబి గ్రామ సర్పంచ్ ఆర్గుల పూర్ణచందర్‌గౌడ్, బిజెపి నాయకులు భుక్య గోవింద్, చైతన్య, లోతర్యతండా సర్పంచ్ విలాస్, నాయకులు గోదూరి నర్సయ్య, అబ్దుల్ ఖాసిం, పోలీసు సిబ్బంది, హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, ఝభీమరాజు, ధన్‌రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ గాడ్గేబాబా జయంతి వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :



పరిసరాల పరిశుభ్రతకు అప్పట్లోనే ప్రాధాన్యమిచ్చి ప్రజలను చైతన్య వంతం చేసిన మహనీయుల్లో సంత్ గాడ్గే బాబా ఒకరని బుద్దిస్ట్ సొసైటి ఆఫ్ ఇండియా భైంసా శాఖ అధ్యక్షులు ప్రసంజిత్ హెమ్లే అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ మైత్రేయ బుద్ద విహార్‌లో బిఎస్ఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్ఫూర్తిదాత సంత్ గాడ్గేబాబా 147వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. గాడ్గేబాబా తన జీవితకాలంలో స్వచ్ఛత కోసం ఎంతో కృషి చేశారని, సామాజిక రుగ్మతల నిర్మూలించేందుకు పాటుపడి సమాజోద్దారకుడిగా నిలిచాడన్నారు. ప్రతీ ఒక్కరూ గాడ్గేబాబాను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛభారత్ కోసం తమవంతు కృషిచేయాలన్నారు.

# అజీం ప్రేంజీ యూనివర్సిటీలో సీట్లు సాధించిన బెల్లంపల్లి సీఓఈ విద్యార్థులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సీఓఈ విద్యార్థులు వరుసగా మూడవ సంవత్సరం అజీం ప్రేంజీ యూనివర్సిటీ ఫలితాల్లో విజయఢంకా మ్రోగించారు. గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చునార్కర్ అఖిలేశ్వర్, తాటి సాయితేజలు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అజీం ప్రేంజీ యూనివర్సిటీ 3దశలలో నిర్వహించిన ప్రవేశపరీక్షలో ప్రతిభ చూపి ఇద్దరూ సీట్లు సాధించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాలు రాష్ట్రాల్లోని కళాశాల నుంచి లక్షల మంది విద్యార్థులు యూనివర్సిటీలు అడ్మిషన్ కోసం తీవ్ర స్థాయిలో ఈ ప్రవేశ పరీక్షలలో పోటిపడుతారు. రాత పరీక్షతో పాటు ఆన్లైన్ మౌలిక పరీక్ష నిర్వహించి విద్యార్థి శక్తి సామర్థ్యాన్ని గుర్తించి తుది ఫలితాలను ప్రకటిస్తారు. యూనివర్సిటీ బుధవారం రాత్రి ప్రకటించిన తుది ఫలితాలలో చునార్కర్ అఖిలేశ్వర్, బిఎస్సీ, బిఎడ్ కెమిస్టి, తాటి సాయి తేజ బిఎస్సీ బిఎడ్ బయాలజీ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా గురువారం సీఓఈ ఆవరణలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు, ఆధ్యాపకుల బృందం విద్యార్థులకు ప్రత్యేక అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా ఫోన్ ద్వార ఆదిలాబాద్ రీజినల్ కోర్డినేటర్ కొప్పుల స్వరూపరాణి అభినందనలు తెలిపారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే దివాకర్ రావు

దండేపల్లి, ప్రభాతవార్త

దండేపల్లి మండలంలోని కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక సత్తయ్య-కీ॥శే॥ లక్ష్మీల కుమార్తె మౌనిక వివాహానికి స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు కుటుంబ పరిస్థితులు మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్ ఫోన్ కాల్‌తో తెలుసుకొని మౌనిక వివాహానికి ఎమ్మెల్యే దివాకర్ రావు కుమారుడు విజిత్ రావు ద్వారా



రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తన కూతురుకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం అని వధువు తండ్రి సత్తయ్య పేర్కొన్నారు. ఇది చూసిన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం రాజయ్య, ఉపసర్పంచ్ నెలిమెల మహేష్, పిఏసిఎస్ డైరెక్టర్ పత్తిపాక సంతోష్, నెలిమెల సుధీర్, ఎంబిడి వెంకటేష్, దనిషెట్టి మల్లయ్య, బొప్పు సురేష్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేవి ప్రతాప్ పై దాడి చేయడం అమానుషం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్యవైశ్య నాయకుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేవి ప్రతాప్ పై బెల్లంపల్లిలో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేయడం అమానుషం అని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు జైన శ్రీనివాస్, రాజన్నలు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు కె.వి. ప్రతాప్‌పై బెల్లంపల్లిలో కాంగ్రెస్ నాయకులు అంతర్గత తగాదాలతో ఒక మంచి నాయకునిపై దాడి చేయడం అమానుషమని తెలుపుతున్నాము. హాత్ సే హాత్ జోడో యాత్రలో పాల్గొనడానికి వచ్చిన ప్రతాప్ పైన బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దాడి చేయడం, తీవ్రంగా దూషించడం సమాజానికి సిగ్గు చేటు అని తెలుపుతున్నమన్నారు.ఈ విషయంపై కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారని రేణిగుంట్ల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా నాయకులు జైన శ్రీనివాస్, రాజన్న తెలియజేశారు.

## శ్రీనివాస్ పై చేసిన దాడి పిరికిపంద, హేయమైన చర్య

మందమర్రి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి బుధవారం రోజు విచ్చేసిన తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు గోమాస శ్రీనివాస్‌పై అదే పార్టీకి చెందిన ఇంకొక వర్గం వారితో పాటు వచ్చిన వారి అనుచరులపై దాడి చేయడం సరైనది కాదు నేతకాని సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నటువంటి శ్రీనివాస్‌పై ఇలాంటి దాడి చర్యలు చేయడం సరైనది కాదు. ఈ దాడి పిరికి పంద చర్యగా భావిస్తున్నామని జిల్లా సునార్కర్ రాంబాబు తెలిపారు. ఇలాంటి దాడులు మరల చేస్తే నేతకాని సమాజం ఊరుకునే పరిస్థితి లేదని చర్యకు ప్రతి చర్య ఉంటుందని సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మీ, సీనియర్ నాయకులు సెగ్యం సుధాకర్, సునార్కర్ శివాని, దుర్గం ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వివాహానికి ఆర్థిక సహాయం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



చెన్నూరు నియోజకవర్గం భీమారం మండలంలో కొత్తగూడెం గ్రామానికి చెందిన పల్ల రవి, అశ్విని వివాహానికి జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజా రమేష్ బాబు గురువారం రోజున వారికి 50కేజీల బియ్యము, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి కూతురు అశ్విని వాళ్ళ అమ్మనాన్న తన చిన్నతనంలోనే చనిపోడం తన మేనత్త చేరదీసి పెంచి పెద్ద చేసి తన కుమారుడు రవికి ఇచ్చి వివాహం చేయడం నిజంగా చాలా అభినందనీయం, సమాజానికి ఆదర్శం అన్నారు.ఇలాంటి ఒక ఆదర్శ వివాహానికి జిఎస్ఆర్ పౌండేషన్ నుండి తమ వంతుగా వారికి సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమరం మండల పెద్దలు నేందర్, లాజర్ దుర్గం, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు హఫిజ్, ఉపాధ్యక్షులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ రాహుల్

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలోని మ్యాదరి పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ రాహుల్ గురువారం సందర్శించారు. అవసర మయ్యే వారికి తక్షణం రీడింగ్ గ్లాసులు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరమయ్యే వారి వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లైయితే 15 రోజుల్లోగా లబ్ధిదారులకు అందుతాయన్నారు. పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువతి వివాహానికి తాళి బొట్టు పట్టు చీర అందచేసిన ప్రేమ్‌సాగర్ రావు

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త

దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన కుదురుపాక సత్తయ్య-కీ॥శే॥ లక్ష్మీల చిన్న కుతూరు మౌనిక వివాహానికి తాళి పట్టు చీర పెట్టి ఆశీర్వదింఇచన మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు. తనకోసం వచ్చి తనకి తాళి బొట్టు అందించి ఆశీర్వదించడం ఆనందంగా ఉందని వధువు కృతజ్ఞతలు తెలుపగా, అధికారం, పదవితో సంబరధం లేకుండా అహర్నిశలు ప్రజల క్షేమం కోసం పాటు పడుతూ పలురకాల ప్రజా కార్యక్రమాలు చేస్తున్న ప్రేమ్ సాగర్‌రావు సేవా కార్యక్రమాలకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

# పోచమ్మ గుడికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలోని ద్వారక గ్రామంలో 12లక్షల దేవాదాయశాఖ నిధులతో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అనిల్, పిఎసిఎస్ చైర్మన్ లింగన్న, మండల ప్రెసిడెంట్ చించు శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారతను చాటుకున్న స్నేహబంధం

హాజీపూర్, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాద ంలో చనిపోయిన స్నేహితుడి తోటి స్నేహితులు తమ వంతు 20వేలు ఆర్థి క సహాయం అంద జేసి ఉదారతన చాటుకున్న సంఘ టన మండలం లోని రాంపూర్ గ్రామం లో బుధవారం రోజున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితె ఈ నెల 19న 1997-1998 బ్యాచ్ శ్రీసరస్వతి శిశు మందిరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగగా ఒకే చోట అందరూ స్నేహితులు కలవడంతో హాజీపూర్ మండలం పడ్తన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్ గ్రామంలో తన స్నేహితుడైన మాటురి మనోమర్ 13సంవత్సరాలు క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయాన్ని గుర్తు చేసుకొని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి స్నేహితులు కలిసి తన తల్లికి మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ 20వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి స్నేహనికి ఉన్న విలువను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు అంకం గంగాధర్, రవీందర్ రెడ్డి, సురేష్, సతీష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులకు పెళ్లి కానుకలు అందించిన ఎమ్మెల్యే

జన్నారం, ప్రభాతవార్త



నూతన వధూవరులను ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ ఆశీర్వదించి గురువారం రోజున జన్నరం మండల కేంద్రంలోని పైడిపెల్లి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మాజీ ఫ్యాక్స్ చైర్మన్ చుంచు భూమన్న కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించి ఏఆర్ఎస్ పెళ్లి కానుకగా అందజేశారు. అదేవిధంగా మండలంలోని తపాలపూర్ గ్రామనికి చెందిన రమేష్ గౌడ్ అన్న కూతురు వివాహానికి ఎమ్మెల్యే హాజరై వధూవరులను ఆశీర్వదించి ఏఆర్ఎస్ పెళ్లి కానుకను అందజేశారు. ఈ వేడుకల్లో జన్నారం, కడెం మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని సర్వీసును ప్రారంభించాలని వినతిపత్రం

జన్నారం, ప్రభాతవార్త

హైదరాబాద్ నగరానికి వెళ్ళడానికి జన్నారం మీదుగా రాజధాని సర్వీసును ప్రారంభించాలని గురువారం రోజున టిఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్ ఆర్ఎంకు టిఎన్ఎం విఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రదాద్ నేత వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నరం పరిసర ప్రాంతా ప్రజలు వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు వందల సంఖ్యలో హైదరాబాద్ మహానగరానికి వెళ్తు వస్తుంటారని టిఎస్ ఆర్టీసీ ఉన్నతిలో భాగంగా ఆదిలాబాద్ నుండి జన్నారం మీదుగా హైదరబాద్‌కు వెళ్ళడానికి రాజధాని సర్వీసులను ప్రారంభిస్తే ప్రజలకు మెరుగైన రవాణా అందుతుందన్న సదుద్దేశంతో టీఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్ రీజినల్ మేనజర్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు.

# రేషన్ సరుకులను లబ్ధిదారులకు సకాలంలో పారదర్శకంగా అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రేషన్ సరుకులను వినియోగదారులకు పారదర్శకంగా అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రగతి నగర్ చౌకదారుల దుకణం అజాదీ అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనీఖి చేశారు. ప్రజలకు పారదర్శక విధానంలో రేషన్ అందుతుందా, పంపిణి ప్రజలు సంతృప్తి ఉన్నారా పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిర్వహించే స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డుల, బయో మెట్రిక్, ఈ పాస్ యంత్రలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారమే ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయ లేదా అని ఆరా తీశారు. అదేవిధంగా షాపులో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారనే వివరాలను అక్కడి అధికారులు, డీలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం క్వాలీటి, అదీకృత డీలరే పంపిణి చేస్తున్నారా అని పరిశీలించారు. ఈ



కార్యక్రమంలో డిఎస్‌వో జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో విజయ్‌కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, డిలర్ సాగాల విజయ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పకడ్బందీగా వ్యవహరించాలి

**- నేరాల చేదన కోసం అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి**

**- పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పకడ్బందీగా వ్యవహరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం శాంతి భద్రతల పరిస్థితులు, పెండింగ్ కేసులు తదితర వాటిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులు ఊత్సాహంతో ముందుకు సాగాలన్నారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న అనుమానితుల ప్రాంతాల్లో ఎక్కువ సమయం గస్తీకి కేటాయించడం ద్వారా నేరాలు నియంత్రణలోకి వస్తాయని తెలిపారు. నేరాల చేదన కోసం అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెండింగ్ కేసులను త్వరిగతంగా పరిష్కరిస్తూ కేసుల సంఖ్యను తగ్గించుకోవడానికి చర్యలు చేపట్టలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం విచారణ చేసి కేసులు చేదించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాసిక్యూషన్‌లో బాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై, తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలు పర్చడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూకోల్స్, పెట్రోకార్ విభాగాలతో నిరంతరం గస్తీని నిర్వహించాలని, గస్తీ నిర్వహణ సందర్భంగా బ్లూ కోల్డ్, పెట్రోకార్ సిబ్బంది లైవ్ స్కానర్, మోబైల్ సెక్యూరిటీ డివైస్‌తో అనుమానిత



వ్యక్తులను పాత నేరస్తులను తనిఖి చేయలన్నారు. స్టేషన్‌లకు వచ్చే బాదిత ప్రజల పట్ల మానవీణ కోణంలో స్పందిస్తూ వేగవంతంగా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతూఏ సైబర్, షీటీం, రోడ్ భద్రత, ట్రాఫిక్ రూల్స్, సిసి కెమెరాల ఉపయోగం, డయల్ 100 తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారి తనకి కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తూ గ్రామాల్లోని అక్రమ, అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారాన్ని అయినా తెలుసుకుని పై అధికారులకు అందించాలని తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపెందుకు అన్ని స్థాయిలకు చెందిన అధికారులు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహ శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ హోంగార్డు నుంచి మొదలుకొని పై స్థాయి అధికారుల వరకు సమర్థవంతంగా విదులు నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీలు విశ్వ ప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మోగిలి, వెంకటేశ్, బన్సీలాల్, కిరణ్, మదుకర్, సర్వర్, ఆర్ఐలు కుమారస్వామి, రజనీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాహం.. దాహం

**-వాటర్ ప్లాంట్ మూత -తాగునీటి కోసం తండ్లాట**

**-పత్తాలేని పంచాయతీ కార్యదర్శి -పట్టించుకోని మండలాధికారులు**

**-మిషన్ భగీరథ నీళ్లకు సైతం నోచుకోని ప్రజలు**

**-ఉన్నతాధికారులు పట్టించుకోవాలంటున్న ప్రజలు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభంకు ముందే తాగు నీటికి కటకట మొదలైంది. నెల రోజులుగా వాటర్ ప్లాంట్ మూత పడడంతో ప్రజలు తాగు నీటికి తండ్లాడుతున్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడినంకా ఒక్క ఆడపడుచు కూడా బిందె పట్టుకోని రోడ్డు మీద కనిపించవద్దని వాగ్దానాలు చేశాడు. కానీ దానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. వాటర్ ప్లాంట్ మూత పడడం, దానికి తోడు మిషన్ భగీరథ నీళ్లు కూడా రాకపోవడంతో స్థానికులు నిత్యం అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో నెల రోజులుగా వాటర్ ప్లాంట్ మూతపడింది. తాగడానికి ప్రైవేట్ వాటర్ ప్లాంట్ వద్దకు స్థానికులు పరుగులు పెడుతున్నారు. అధిక ధరలకు వాటర్ ప్లాంట్‌ల నుంచి తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. వాటర్ ప్లాంట్‌ను నిర్వహించాల్సిన పంచాయతీ కార్యదర్శి పత్తాలేకుండా పోవడంతో, మూసి ఉన్న ప్లాంట్‌కు మరమ్మతులు చేసే నాధుడే కరువయ్యారు. ఇప్పటికే వాటర్ ప్లాంట్ బోరు చెడిపోవడంతో బయటకు తీసి మూలకు పడేశారు. పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రాకున్నా పర్యవేక్షించాల్సిన మండలాధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు. వాటర్‌ప్లాంట్ బోరుతో పాటు శ్రీ చెన్నకేశస్వామి ఆలయం బోరు మోటర్



చెడిపోయి ఏళ్లుగడుస్తున్న మరమ్మతులు చేసే వారేకరువయ్యారు. పలుమార్లు మండలాధికారులకు స్థానికులు విన్నవించుకున్నా పట్టించుకున్నా పాపానపోలేదు. అదేవిధంగా గ్రామంలో ఉన్న బోర్లు చేడిపోయిన మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకున్నా దఖాలాలు లేవు. వాటర్ ప్లాంట్ నిర్వహణ సమయంలో వచ్చిన డబ్బులతో నైనా మరమ్మతులు చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్‌కు చెందిన షెటర్ తుప్పు పట్టడంతో కర్ర సాయంతో షెటర్‌ను నిలుపుతన్నారు. అంతేకాకుండా వాటర్ ప్లాంట్ పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉన్నప్పటికి పట్టించుకునే వారే లేరు. షెటర్ చెడిపోవడంతో నిత్యం తెరిచి ఉంచడం, వాటి పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా చెడిపోయి, బోరు మోటర్ సైతం పడి చేయకపోవడంతో స్థానికులకు తాగడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకోరావాలని స్థానికులు కోరుతున్నారు.





# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ నందికొండ నర్సింగరావు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని తెలంగాణ రాష్ట్ర లా సెక్రటరీ నందికొండ నర్సింగరావు గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించారు. ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్ లడ్డూ ప్రసాదం అందజేశారు. లా సెక్రటరీ నర్సింగరావును స్థానిక సబ్ జడ్జి రవీందర్, మేజిస్ట్రేట్ ప్రతీక్ సిహాగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారివెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

# ఆర్చరీ క్రీడాకారని తానపర్తి చికితను అభినందించిన జిల్లా కలెక్టర్



**ఎలిగేడు,ప్రభాతవార్త :** అంతర్జాతీయ ఆర్చరీ పోటీలలో భారతదేశం తరపున పాల్గొనటానికి ఎంపికైన పెద్దపల్లి జిల్ల ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన కుమారి తానిపర్తి చికితను గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అభినందించారు. తానిపర్తి చికిత జాతీయ స్థాయిలో ఆర్చరీ పోటీలో అనేక సార్లు ప్రతిభ కనబరిచారు. వరల్డ్ ఛాంపియన్షిప్, వరల్డ్ కప్, ఏషియన్ పోటీలలో ఏషియన్ ట్రయల్స్ లో మెరుగైన ప్రదర్శన కనబరిచి ర్యాంకును సంపాదించిందని, ప్రపంచ స్థాయిలో ఆర్చరీ పోటీలో అనేక సార్లు ప్రతిభ కనబరిచారు. వరల్డ్ ఛాంపియన్షిప్, వరల్డ్ కప్, ఏషియన్ పోటీలలో ఏషియన్ ట్రయల్స్ లో మెరుగైన ప్రదర్శన కనబరిచి ర్యాంకును సంపాదించిందని, ప్రపంచ స్థాయిలో భారతదేశ తరపున ఆర్చరీ విభాగంలో మన జిల్లాకు చెందిన క్రీడాకారిణి తానిపర్తి చికిత ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. పట్టుదల కృషి చేసి అంతర్జాతీయ స్థాయిలో సైతం ప్రతిభను కనబరిచి, దేశానికి, మన జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వై. తిరుపతిరావు, తానిపర్తి తండ్రి శ్రీనివాస్‌రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ కమిటి పాలకవర్గం

**పెగడపల్లి - ప్రభాతవార్త :** నూతనంగా నియమింపబడిన మార్కెట్ కమిటి పాలకవర్గం గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని మంత్రి సన్మానించారు. సీనీయర్ నాయకులు ఓరుగంటి రమణరావు, ఇరుగురాల ఆనందం, మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, వైస్ చైర్మన్ రాజు అంజనేయులు డైరెక్టర్లులు ఏడుమ్యాకల పద్మ, ఇటిక్యాల కిరణ్, పలుమారు విజయ్, అజ్మీరా భూమ నాయక్, తడగొండ సాగర్, చెట్ల శ్రీనివాస్, పన్నాటి లావణ్య, మడిగల తిరుపతి, ఏరు కనుకయ్య, ముదుగంటి గోపాల్ రెడ్డి, నునుగొండ మోహన్, వెల్మ సత్యనారయణ రెడ్డి, నంచర్ల సింగల్ విండొ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకుల తదితరులు ఉన్నారు.

